## మెరుగైన ఫలితాలను సాధిస్తున్న సింగరేణి సంస్థ



**విద్యుత్, సోలార్ ఉత్పత్తిలో ముందంజ**
**సింగరేణి జీఎం బళ్లారి శ్రీనివాసరావు**

*భూపాలపల్లి, జనవరి26, ప్రభాతవార్త*

సింగరేణి సంస్థ వివిధ రంగాల్లో నిరంతరం తన స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ అన్ని ప్రభుత్వ రంగ సంస్థల కంటే మెరుగైన లక్ష్యాలను నిర్ధేశించుకుంటూ తనవంతు పాత్రను పోషిస్తుందని

2లో...




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 27, జనవరి 2024 | 16 పేజీలు


## టెక్స్‌టైల్స్ పరిశ్రమలో మెగా....
# అవినీతి



- రెవెన్యూ అధికారులు, గులాబి లీడర్ల కుమ్మక్కు?
- సమగ్ర విచారణ చేపట్టాలి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వానికి సంగెం రైతుల విజ్ఞప్తి

2 లో..

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండవ్రరంగల్ (నిఘాటీమ్):**

తెలంగాణలోనే ఓరుగల్లు జిల్లా సంగెం మండలంలో నెలకొల్పిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పరిశ్రమ రాష్ట్రంలోనే అతి పెద్దదని గత బిఆర్ఎస్ ప్రభుత్వ మాజీ సీఎం, మంత్రి కేటిఆర్ పలు సందర్భాల్లో కంపెనీల ప్రారంభోత్సవం బహిరంగ సభల్లో బాహాటంగా చెప్పిన విషయం విధీతమే. కాగా అధికారులు, గులాభి లీడర్లు కుమ్మక్కై మెగా కుంభకోణానికి పాల్పడ్డారని గీసుగొండ సంగెం మండలాల్లో తీవ్ర చర్చ జరిగినప్పటికి ప్రభుత్వం బిఆర్ఎస్‌దే కావడం వల్ల ద్వితీయ శ్రేణి మండల గులాభినేతలు, రెవిన్యూ అధికారులు, కుమ్మక్కై అప్పటి వరంగల్ ఆర్డీవో ఆధ్వర్యంలో భూముల నష్టపరిహారం విషయంలో గోల్‌మాల్ చేసి అతిపెద్ద కుంబకోణానానికి పాల్పడి కోట్లు కాజేశారని అన్నదాతలకు తీవ్ర అన్యాం జరుగుతుందని కోర్టును ఆశ్రయించిన ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నదాతలు అక్రందన వెలిబుచ్చుతున్నారు. చెరువు శిఖం భూములకు, అసైన్డ్ భూములకు ఆర్డీవో, గీసుగొండ, సంగెం మండ లాలకు చెందిన మండల రెవిన్యూ అధి కారులు, మండల గులాభి లీడర్లతో కలిసి భారీ అవి



# జాతర
## పనులు తొందరగా....
# పూర్తి చేయండి

2 లో..

- జంపన్న వాగు, ఆర్టీసీ వై జంక్షన్, స్థాన గట్టులు, పార్కింగ్ పనులు పరిశీలన
- దైవదర్శనం భక్తులకు సునయాసంగా ఉండేటట్లు చూడాలి
- జాతర పనులు జనవరి చివరి నాటికి పూర్తి చేయండి
- భక్తులకు ఇబ్బంది లేకుండా అందుబాటులోకి రావాలి
- శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్క అధికారులకు ఆదేశం

**మేడారం ప్రభాతవార్త:**

జాతర పనులు తొందరగా పూర్తి చేయాలని ఆయా శాఖల అధి కారులను మంత్రి సీతక్క ఆదేశించారు. మేడారాన్ని శుక్రవారం సందర్శించి, తొమ్మిది శాఖల అధికారులు భక్తుల కోసం చేపట్టిన పనులను పరిశీ లించారు. జంపన్నవాగులో చేపట్టిన నాళ్ళల ఏర్పాటు, వాగులో ఇసుక చదును పనులను పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా బావులలో పూడిక తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఊరట్టం క్రాస్ వద్ద నడుస్తున్న సీసీ రోడ్ పనులను పరిశీలించారు. ఊరట్టం వైపు భక్తుల రద్దీ ఎక్కువగా...

16వ పేజీలో...

# మురిసిన...
# మువ్వన్నెల జెండా



- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర వేడుకలు
- స్వతంత్ర్య సమరయోధులకు ఘన సన్మానం
- ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేత
- అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు
- జెండా ఆవిష్కరించిన కలెక్టర్లు

వివరాలు 16 లో..



*ప్రభాతవార్త, వరంగల్ :*

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గణ తంత్ర వేడుకలు అంబురా న్నంటాయి. పట్టణం, గ్రామాల్లో మువ్వన్నెల జెండా రెపరెప లాడాయి ఈ సంద ర్భంగా నిర్వహించిన కార్య క్రమాలు అల రించాయి. ఖిలా వరంగల్‌లోని ఖుష్ మహల్, జిల్లాలోని కలెక్టరేట్లు, పలు విద్యా సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో నిర్వ హించిన సంస్కృతిక** కార్యక్రమాలు పలువురి అహుతులను అలరించాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా జిల్లాల కలెక్టర్లు జెండా ఆవిష్కరించారు.

**జిల్లాలో ప్రజాపాలన..**

జిల్లాలో ప్రజాపాలనతో ముందుకు పోతున్నామని వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. 75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్‌మహల్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగా వైభవంగా నిర్వ హించారు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి

## ఆయిల్‌ఫామ్ సాగుతో రైతుకు మంచి
# దిగుబడి





16 పేజీ




# మెరుగైన ఫలితాలను సాధిస్తున్న సింగరేణి సంస్థ

మొదటి పేజి తరువాయి :

భూపాల పల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివా సరావు అన్నారు. గణతంత్ర్య దినోత్స వాన్ని పురస్క రించుకొని సింగరేణి జీఎం కార్యాల యంలో జాతీయ పతాకంను ఆవిష్క రించిన అనంతరం పలు రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏటాటా మెరుగైన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలతో పాటు స్వయంగా థర్మల్ విద్యుత్, సోలార్ ఉత్పత్తిని కూడా చేస్తూ రాష్ట్ర, దేశ విద్యుత్ కొరతను నివా



రించటంలో ప్రధాన భూమిక పోషిస్తున్నామన్నారు. కంపనీ విస్తరణలో భాగంగా నైనీ బ్లాక్ నందు త్వరలో ఉత్తత్తి ప్రారంభం కానుందని, గత సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది కూడా ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా అంశాల్లో సమిష్టి కృషితో మెరుగైన అభివృద్ధి సాధిస్తూ లక్ష్య సాధనలో ముందుకు పోతున్నామన్నారు. 2016లో సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి మాత్రమే చేసి బొగ్గు పరిశ్రమగా గుర్తింపు సాధించినప్పటికి తదుపరి విద్యుత్ తయారీ రంగంలో ప్రవేశించి 1200 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ తెలంగాణ రాష్ట్రానికి అందిస్తుందని అన్నారు. అతి త్వరలో మరో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను



ప్రారంభించుటకు కృషి జరుగుతుందని, ఈ ప్లాంట్ ప్రారంభం ద్వారా దేశాభివృద్ధికి సింగరేణి సంస్థ దిక్సూచిగా మరింత గుర్తింపు సాధించగలదనే విశ్వాసం ఉందన్నారు. సోలార్ పద్దతిలో 300 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు ప్రతిపాదించగా 224 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయటం జరుగుతుందని, మరో 76 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కృషి జరుగుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు ఉత్పత్తి లక్ష్యం 60.04 మిలియన్ టన్నులు కాగా 54.51 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించామన్నారు. భూపాలపల్లి ఏరియాలో ఇప్పటి వరకు 38.85 లక్షల టన్నుల లక్ష్యం కాగా 25.77 లక్షల టన్నులు సాధించామని, గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే 24 శాతం అధికమన్నారు. గత ఏడాదితో పోల్చితే 85.74 కోట్ల నష్టంను తగ్గించామని వెల్లడించారు. అండర్‌గ్రౌండ్ గనులలో ఎస్‌డిఎల్ యంత్రాల పనితీరు, ఇసుక కొరత, వివిధ సమస్యలు, మెడికల్ ఇన్‌వాలిడేషన్ ద్వారా నైపుణ్యం కలిగిన ఉద్యోగులు అత్యధికంగా పదవీ విరమణ పొందటం, యువ ఉద్యోగుల గైర్హాజర్ వలన అనుకొన్న స్థాయిలో ఉత్పత్తిని సాధించలేక పోతున్నా మన్నారు. ఉత్పత్తితో పాటు కార్మిక సంక్షేమంకు సింగరేణి సంస్థ కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా 1239 మందికి కారుణ్య నియాకాలను చేపట్టి నియామక పత్రాలను అందించామని, 994 డబుల్ బెడ్ రూం క్వార్టర్స్ నిర్మాణం చేపట్టి కార్మిక కుటుంబాలకు అందజేశామన్నారు. భూపాలపల్లి ఏరియాలో సింగరేణి కార్యకలా పాలను ప్రారంభించి 36 ఏళ్లు పూర్తి చేసు కుందని, మరిన్ని నిక్షేపాలను గుర్తించి నిరంతర ప్రణాళికతో ముందుక సాగుతామని జీఎం శ్రీనివాసరావు వివరించారు.

**ఉత్తమ కార్మికులకు సన్మానం......**

భూపాలపల్లి ఏరియా ఉత్తమ కార్మికులను సింగరేణి యాజమాన్యం ఎంపిక చేయగా రిపబ్లిక్ దినోత్సవంను పురస్క రించుకొని ఉత్తమ కార్మిక కుటుంబాలను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. కేటికే 1వ గనిలో హెడ్ ఓవర్‌మెన్ మహ్మద్ రాజ్‌మహ్మద్, జనరల్ మజ్దూర్ కాసర్ల



శ్రీనివాస్, కేటికే 5వ గనిలో హెడ్ ఓవర్‌మెన్ ఈర రవీందర్, టెండాల్ బి కోమురయ్య, కేటికే 6వ గనిలో ట్రామర్ వద్దపల్లి భూమయ్య, ఫిట్టర్ హెల్పర్ మోతుకూరి బాలయ్య, కేటికే ఓసీపీ 03 అండర్‌గ్రౌండ్‌లో ఫోర్‌మెన్ గుగులోత్ రాజునాయక్, ఎస్‌డిఎల్ ఆపరేటర్ పూరేల్ల శ్రీనివాస్, కేటికే ఓసీపీ 02లో హెడ్ ఓవర్‌మెన్ గోపతి లచ్చులు, ఏసిఎం బి కుమారస్వామి, కేటికే ఓసీపీ 03లో జనరల్ మజ్దూర్ సోల్లేటి కృష్ణారెడ్డి, ఫిట్టర్ బాల్నేని మహేందర్‌రావులను ఆయా గనుల ఏజంట్‌లు, గని మేనేజర్‌లు, వెల్ఫేర్ ఆఫీసర్‌ల సమక్షంలో సన్మానం చేశారు.

అనంతరం పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# టెక్స్‌టైల్స్‌లో పరిశ్రమలో మెగా అవినీతి

మొదటి పేజి తరువాయి :

పాల్పడ్డట్లు తెలుస్తోంది. దీనిలో స్థానిక ఎమ్మెల్యే సహకరించినట్లు చర్చ జోరందుకున్నప్పటికి పీఏ టూ పీఎం వరకు అన్న చందంగా నాటి బిఆర్ఎస్ పరిపాలన ఉండేదని లీడర్ల ఇష్టారాజ్యాంగా రెవిన్యూ అధికారులు, బినామీ పేర్లపైన పట్టాలు ఇప్పించి అసైన్డ్ భూముల అన్నదాతలకు చెల్లించాల్సిన నష్టపరిహారంలో సగం వరకు కాజేశారని రైతులు నాడు మొరపెట్టుకున్నా ఉన్నతాధికారులు సైతం అవినీతి పరులకే అండగా నిలిచారన్న ఆరోపణలు ఉన్నాయి. సంగెం మండల పరిధిలోని గుట్టపల్లి రెవిన్యూ శివారులోని చింతలపల్లి, శాయంపేట, కాంట్రపల్లి, గుండ్రపల్లి, సంగెం పలు గ్రామాల రైతుల నుండి నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం సుమారు 1300 ఎకరాలు రైతుల వద్ద నుండి భూమి సేకరించగా అందులో సేద్యం చేస్తున్న పాస్‌బుక్‌లు ఉన్న అసలు రైతులకు ఒక్క ఎకరాకు పదిలక్షల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకోగా అట్టి సేద్యం చేసే అన్నదాతల భూములు నేడు ఎకరాకు మార్కెట్‌లో 30 నుంచి 40లక్షల మేరా ధర పలుకుతుందని పరిశ్రమల పేరా తమ భూములు లాక్కున్నారని భూమిలేని నిరుపేదలుగా వ్యవసాయ కూలీలుగా మారామని పలు గ్రామాల రైతులు వాపోతున్నారు. కాగా






గత ప్రభుత్వంలో భూములు ఇవ్వని రైతులను బ్లాక్‌మేయిల్ చేసి బెదిరించి ఓ మండల బడానేత రెవిన్యూ అధికారులను కూర్చోబెట్టి రైతుల వద్ద నుండి నయాన్నో భయాన్నో భూములు సేకరించినప్పటికి పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించకపోవడంతో పాటు 1300 ఎకరాలలో సుమారు 100 ఎకరాలకు పైగా ఉన్న అసైన్డ్ భూములకు ప్రభుత్వం ఏడున్నరలక్షల నష్టపరిహారం అందించగా అందులో ఎకరాకు సుమారు మూడున్నర లక్షల రూపాయలను కాజేశారని రైతులు గగ్గోలు పెట్టిన విషయం విధీతమే. భూములు ఇవ్వమని తిరగబడ్డ రైతులపై బిఆర్ఎస్ నేతలు దౌర్జన్యఖాండ చేసి భూములు లాక్కున్నారని అట్టి భూములకు పూర్తి నష్టపరిహారం కోసం గుండ్రపల్లి, చింతలపల్లి,



కాట్రపల్లి, న్యూశాయంపేట రైతులు హైకోర్టును ఆశ్రయించి కేసులు వేసినప్పటికి నాటి ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా కాలేదని అన్నదాతలు ఆక్రందన వెలిబుచ్చుతున్నారు. ఇప్పటికి కోర్టుల చుట్టు నష్టపరిహారం కోసం తిరుగుతున్నామని తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువలైన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల గోడును పరిశీలించాలని వరంగల్ జిల్లాకు చెందిన మంత్రి శ్రీమతి కొండా సురేఖ, పరకాల నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, మెగా కుంభకోణానికి పాల్పడిన అధికారులు లీడర్లపై చర్యలు తీసుకొనుటకు సమగ్ర విచారణ చేపట్టాలని పూర్తి స్థాయి నష్టపరిహారం చెల్లించాలని నాటి రెవిన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సురేఖను, ఎమ్మెల్యే రేవూరి కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మహబూబాబాద్/గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త

మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి వద్ద శుక్రవారం రాత్రి 10 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో గూడూరు మండలం బొద్దుగొండ గ్రామానికి చెందిన సైదులు అనే యువకుడు మృతి చెందాడు. రాత్రి ద్విచక్రవాహనంపై మానుకోట వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# పలు డివిజన్లలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొటర్లు, ప్రముఖులు**

పోచమ్మ మైదాన్, జనవరి 26, ప్రభాతవార్త





75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రేటర్ వరంగల్ నగరంలోని పలు డివిజన్ల వారీగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్థానిక కార్పొరేటర్లు, గోవిందాద్రి ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధులను శాలువాతో ఘనంగా సత్కరించారు. స్థానికులకు, పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. గణ తంత్ర వేడుకల్లో భాగంగా పోచమ్మ మైదాన్, కొత్తవాడ, కాశిబుగ్గ, దేశాయిపేట రోడ్డు, సంతోషిమాత కాలనీ, గోవిందరాజుల గుట్ట గోశాల, ఎల్బీనగర్‌తో పాటు పలు కాలనీల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బస్వరాజు కుమార స్వామి, గందె కల్పన నవీన్ గుప్తా, సురేష్ జోషి, రామ తేజస్విని శిరీష్, బస్వరాజు శిరీష శ్రీమాన్, పుర్కన్, గోవిందరాజుల గుట్ట ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస స్వామి, డాక్టర్ బందెల మోహన్ రావు, డాక్టర్ బైరి లక్ష్మి నారాయణ, ప్రతినిధులు, ప్రజలు, ఆలయ అర్చకులు, ముఖ్య నాయకులు, విద్యార్థులు స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# జాతర పనులు తొందరగా పూర్తి చేయండి

మొదటి పేజి తరువాయి :

ఉంటుందని, చెప్పట్టిన పనులు పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోను ఆదేశించారు. అంతేకాకుండా జంపన్న వాగు వెంబడి కన్నెపెల్లి, కొత్తూరు, ఏరియాలలో ఏర్పాటు చేస్తున్న పనులు తొందరగా అందుబాటులోకి రావాలన్నారు.

**-కన్నెపెల్లి సారలమ్మ గుడి పరిశీలన, భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి**

కన్నెపెల్లిలోని సారలమ్మ గుడిని మంత్రి సీతక్క అధికారులతో కలిసి సందర్శించారు. గుడి చుట్టు గల ప్రహరీ గోడకు రంగులు వేయాలని, భక్తులు వస్తున్నందున లైట్లు ఏర్పాటు చేయాలని, భక్తులు గుడి వద్ద విడిధీ చేస్తారని, త్రాగు నీరు, మరుగుదొడ్ల పనులను అందుబాటు చేయాలని అన్నారు. కన్నెపెల్లిలోని సారలమ్మ గుడి పరిసరాలలో చేపట్టిన పనులు అందుబాటులోకి తెస్తే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. రాత్రి వేళల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా ఐ మాస్ లైట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. దారి పోడవున త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసినట్లయితే దహం వేసినప్పుడు త్రాగు సరఫరా అందుబాటులో ఉంటుంది అన్నారు. ఏమైన సమస్యలు ఉన్నట్లయితే సారలమ్మ పూజారులు, అధికారుల దృష్టికి తేస్తే పరిశీలించాలని అన్నారు. మేడారంలో ఏర్పాటు చేసినట్లుగానే ఇక్కడ కూడా పనులు సమర్థవంతంగా ఉండాలన్నారు.

**-జనవరి చివరిలోగా పనులు పూర్తి కావాలి**

జాతర సందర్భంగా చేపట్టిన పనులన్ని ఆలస్యం కాకుండా జనవరి చివరిలోగా ప్రగతిలోకి రావాలని, ఆ పనులన్ని సెక్టోరియల్ అధికారులు చూసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ, ఐటీడీఏ పీవో అంకిత్ ఈ పనుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తులు తెలంగాణ ప్రాంతం నుంచే కాకుండా పోరుగు రాష్ట్రాల నుంచి బాగా వస్తున్నందున బుధ, గురు, ఆది వారాలలో కాకుండా మిగతా రోజులలో కూడా భక్తుల రద్దీ పెరుగుతుందని, సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఆమె వెంట ఐటీడీఏ ఏపీవో వసంతరావు, జిల్లా ఎస్పీ అంబరేష్, ములుగు డిఎస్పి రవీందర్, ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్, ఎండోమెంట్, రెవెన్యూ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, డిపిఓ వెంకయ్య, ఇతర శాఖల అధికారులు వెంట ఉన్నారు.



# అక్షర జ్ఞానం గ్రామీణ విద్యార్ధులకు చేయూత

**-మారుమూల ప్రాంతాల్లో పాఠశాలలకు మౌళిక వసతులు కల్పనకి కృషి చేస్తున్న జేడీ ఫౌండేషన్**

ప్రభాతవార్త, కన్నాయిగూడెం:
గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలకు అవసరమైన మౌళిక సదుపాయాలకి స్వచ్ఛంద సంస్థలు, ప్రముఖులు ముందుకు రావాలని జేడీ ఫౌండేషన్ ఇంచార్జి మురళీ మోహన్ కుమార్ అన్నారు. రిపబ్లిక్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణలోని ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం గొత్తి కోయగూడెం అనే మారుమూల గ్రామంలోని ఎంపీపి బంగారు పల్లి పాఠశాల పరిస్థితిని జేడీ ఫౌండేషన్ ఇంచార్జి మురళీ మోహన్ తెలుసుకొని, వెంటనే జేడీ ఫౌండేసన్ సభ్యుల ఆర్ధిక సహకారంతో స్కూల్‌కి కావలసిన



వైట్ బోర్డులు, రాక్స్, స్టేషనరీ, విద్యార్థులు కూర్చోవడానికి మాట్స్ చెప్పుల స్టాండ్స్, చెప్పులు, టిఫిన్ బాక్స్‌లు, ఇతర వసువులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, వేమూరి పవన్, హెడ్ మాస్టర్ అబో ఁజు రాజేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఐనవోలు,ప్రభాతవార్త
మండల వ్యాప్తంగా శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హన్మకొండలో ఉన్న ఐనవోలు మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ సందర్బంగా ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు, తహశీల్దార్ కార్యాలయంలో విక్రమ్ కుమార్, పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో ఎస్సై గైకడి అనిల్‌కుమార్, మల్లన్న ఆలయ ఆవం ఇంలో ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, శ్రీమలి ్లకార్జున మండల సమైక్య కార్యాలయంలో ఏపిఎం చీకటి రాజ్‌కుమార్, అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బరిగెల భాస్కర్, మండలవ్యాప్తంగా గ్రామ పంచాయితీల్లో సర్పంచ్‌లు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రిన్సిపల్‌లు జాతీయ జెండాలను ఎగర వేశారు. జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, ఎంపీడీవో వెంకటరమణ ,ఏపివో నక్క కుమార స్వామి, మండల కో ఆప్షన్ మెంబర్ గుంషావలీ, ఎంపీటీసీలు మెరుగు రాజేందర్, సోమేశ్వర్, సెర్ప్ సీసీలు మోహన్ బాబు, ప్రశాంత్, ఎల్లయ్య, శంకరయ్య, మాజీ ఎంపీ టీసీ మధుగ శ్రేణులు, పాల్గొన్నారు.

## ఆదర్శలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కాటారం, జనవరి 26, ప్రభాతవార్త
కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు నిర్వహించిన ఫరేడ్ కార్యక్రమాలు, విద్యార్థులు చేసిన కోలాట నృత్యాలు అలరించాయి. జాతీయ నాయకుల వేషాధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కోమల్ ప్రీత్‌కౌర్‌లు విద్యార్థులకు బహమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంబ్రిడ్జిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-చూపరులను ఆకట్టుకున్న విద్యార్ధుల నృత్యాలు**

కాటారం, జనవరి 26, ప్రభాతవార్త
కాటారం మండలకేంద్రంలోని ఏ1 కేంబ్రిడ్జి పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ తాటి శ్రీనివాస్ గౌడ్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, వార్డు సభ్యులు తదితరులు హాజరయ్యారు. అనంతరం స్వీట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం బహుమతులను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం



నల్లబెల్లి, జనవరి 26, ప్రభాతవార్త
మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామానికి చెందిన కొలగాని సంపత్, ఇటీవల గుండెపోటుతో మృతిచెందడంతో మృతుడి కుటుంబ సభ్యులకు రూ.26వేల నగదును ఆర్థిక సహాయంగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మృతుని క్లాస్‌మెంట్లు మాట్లాడుతూ 1998 సంవత్సరం వరకు కలిసి నల్లబెల్లి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసుకున్న మాలో ఒకడైనా స్నేహితుడు సంపత్ మరణించడం తీరని లోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తన తోటి స్నేహితుని కుటుంబాన్ని అన్నివేళలా ఆదుకుంటామని పేర్కొనడంతో పాటు తమ కుటుంబానికి ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మృతుని స్నేహితులు, కుసుంబ రఘుపతి, పొడేటి శ్యామ్‌రాజ్, నాతి రాజేందర్, రామిని వెంకటేష్, పెద్ది లక్ష్మణ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శివగణేష్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



నర్సంపేట, జనవరి 26, ప్రభాతవార్త
శివగణేష్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని లక్నెపెల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కీ.శే.ఎంబాడి శివగణేష్ మృతిచెందగా ఎమ్మెల్యే వారి స్వగృహానికి శుక్రవారం వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్ధిక సహాయం



నర్సంపేట, జనవరి 26, ప్రభాతవార్త
పట్టణంలోని పదో వార్డులోని పోచమ్మవాడకు చెందినటువంటి రుద్రాపు వాణి అకాల మరణం చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయాన్ని వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎదురబోయిన రామస్వామి, వలస సత్యం, అరపెల్లి బాబు, దాసి గోపి, గార్య శ్రీకాంత్, శ్రీరామోజు రాము, పస్తం హనుమంతు, పస్తం రాము, ఆరెపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు



దుగ్గొండి, జనవరి 26, ప్రభాతవార్త
రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని తెలంగాణ ఆర్ఎం నరేష్ అన్నారు. మండలంలోని స్వామిరావుపల్లి గ్రామంలో మోర్తాల మహేందర్ మిర్చి పంటలో దిశ అగ్రిసీడ్ 5129 ఆధ్వర్యంలో రైతు క్షేత్రీయ ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు విత్తేముందు విత్తనశుద్ధి చేసి విత్తితే ఎలాంటి చీడపీడలు దరిచేరవన్నారు. దిశ 5129 మిరపరకం విత్తితేవ మేలైన పంటలు వస్తాయన్నారు. రైతులు ఈరకం విత్తితే ఎకరానికి 35 నుండి 40 క్వింటాళ్ల వరకు దిగబడి వస్తుందన్నారు. చీడపీడలు దరిచేరవన్నారు. అధికంగా కాపుకాస్తాయన్నారు. తెగుళ్లను తట్టుకొని మేలైన పంటలు వస్తాయన్నారు. ఈ క్షేత్రీయ ప్రదర్శనలో 300 మంది పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ఎల్లబోయిన స్వామి, కొమురయ్య, భగవత్‌సీడ్స్ వరంగల్ అమ్మజగన్ రైతులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు కన్వీనర్గఆ సతీష్‌రెడ్డి నియామకం



నర్సంపేట, జనవరి 26, ప్రభాతవార్త
ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు కోసం కాంగ్రెస్ పార్టీ డివిజన్ కన్వీనర్‌గా పబ్బతి సతీష్‌రెడ్డి, మండల ఇంచార్జిగా గండు రమేష్‌బాబును నియమిస్తూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్‌లోని గ్రాడ్యూయేట్స్ అందరు ఓటు నమోదు చేసుకునేలా చొరవ తీసుకుంటామని అన్నారు. గ్రాడ్యూయేట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి బీమా చెక్కు అందజేత



నర్సంపేట, జనవరి 26, ప్రభాతవార్త
ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం కార్యాలయం ఆద్వర్యంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ధరావత్ పాశ్చ్య నర్సంపేట సంఘ సభ్యుడు కాగా అతని కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చెక్కును అధ్యక్షులు మోరాల మోహన్‌రెడ్డి, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో వారి కుమారుడు ధరావత్ యాకుబ్‌కి అందించారు. ఈ కార్యక్రమంతో సంఘ వైస్ చైర్మన్ మేర్గు శ్రీనివాస్, సంఘ డైరెక్టర్లు పాల్వాయి రాము, దొంగల వెంకటమ్మ, బానోతు లక్ష్మణ్, బొబ్బల రమణారెడ్డి, బైరి జనార్ధన్‌రెడ్డి, గుజ్జుల మాధవరెడ్డి, పెరు సాంబరాజ్యం, మిట్టగడుపుల సుప్రజ కోమాండ్ల రాజిరెడ్డి, దరుగురి తిరుపతి, దామెర రవీందర్, సంఘ సీఈవో తడక రాజు, సిబ్బంది మధు, బొంద్యాలు కిరణ్, సతీష్, యామిని, రైతులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కాటారం, జనవరి 26, ప్రభాతవార్త**

కాటారం మండలంలో శుక్రవారం ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ నాగరాజు, పిఏసిఎస్‌లో వైస్ ఛైర్మన్ దబ్బెట స్వామి, కాంగ్రెస్, బిజేపి, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలలో మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, బొమ్మన భాస్కర్ రెడ్డి, తోట జనార్ధన్ ఆదేశాల మేరకు యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అనంతుల శ్రీనివాస్, కిరాణ వర్తక సంఘం ఆధ్వర్యంలో కలికోట శ్రీనివాస్, కాటారం గ్రామ పంచాయతీలో సర్పంచ్ తోట రాధమ్మ, కెడిసిసి, ఎస్‌బిఐ, యూనియన్, తెలంగాణ గ్రామీణ బ్యాంకులలో ఆయా శాఖల అధికారులు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళశాలల్లో సంబంధిత ప్రిన్సిపాల్‌లు, సిబ్బంది, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు, స్వచ్ఛంధ సంఘాలు, కుల సంఘాల నాయకులు జాతీయ పతకాన్ని ఆవిష్కరింపజేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం పలువురు ఏర్పాటు చేసిన వేదికల వద్ద ప్రసంగించారు. ఈకార్యక్రమాలల్లో ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఎంపిటీసీలు జాడీ మహేశ్వరి-రమేష్, రూప,



ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత సేవా కార్యక్రమాలను చేపట్టాలి

**-ఆదివారంపేట సర్పంచ్ దండ్రు కిష్టమ్మ**

**-విద్యార్థులకు బ్యాగులను అందజేసిన యువత**

**కాటారం, జనవరి 26, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని ఆదివారంపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఓడేటి రంజిత్ రెడ్డి, సూరం శ్రీకాంత్ రెడ్డి, దానం రంజిత్‌లు శుక్రవారం బ్యాగులను ప్రధానం చేశారు. విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని బ్యాగులను ప్రధానం చేయడం సంతోషకరమని, ఇలాంటి యువత ఇంకా ముందుకు వచ్చి మరిన్నీ సేవా



కార్యక్రమాలు చేయాలని పలువురు అభిప్రాయ పడుతూ, బ్యాగులను అందజేసిన వారిని అభినందించారు. అదేవిధంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేయడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, ఉపాధ్యాయులు రేపాల వేణు గోపాల్ హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దండ్రు కిష్టమ్మ, కార్యదర్శి వంశీకృష్ణ, ప్రదానోపాధ్యాయులు మోహన్ రావు, ఉపాధ్యాయులు రేపాల వేణు గోపాల్, వార్డు మెంబర్లు సూరం కృష్ణ, దానం సుగుణ, ఒడేటి సరోజన, ఆత్కూరి అనూష, కారోబర్ రవి, ఫీల్డ్‌అసిస్టెంట్ సమ్మయ్య, యూత్ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఏడబ్ల్యుటిసీ కాంతలక్ష్మీ, ఆవా వర్కర్ లలిత తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిభా విద్యార్థినీలకు విద్యసామాగ్రి అందజేత



**కాటారం, జనవరి 26, ప్రభాతవార్త**

75వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని కాటారం మడంలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్ విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్లు, స్కేల్స్, పెన్నులను స్వయం కృషి స్వచ్ఛంధ సంస్థ గారెపల్లి ఆధ్వర్యంలో అందజేశారు. రానున్న 10వ తరగతి బోర్డు పరీక్షలను దృష్టిలో పెట్టుకొని కాటారం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ 10/10జిపిఏ సాధించిన బాలికలకు రూ.5000/-నగదు, బాలురకు రూ.3000/-నగదు ప్రోత్సహకాన్ని అందజేయనున్నట్లు సంస్థ నిర్వాహఖులు కొట్టే సతీష్ తెలిపారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛంధ సంస్థ సభ్యులు మనోహర్, సురేష్, విక్రమ్, ఆదిత్య, సుమన్, పవన్, అంజి, అభి, మహేందర్, పాఠశాల ఎస్ఓ చల్ల సునీత, ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కాళేశ్వరం, జనవరి 26, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వెన్నపెరెడ్డి వసంత -మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ వసంత జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ జెండాకు గౌరవ వందనన స్వీకరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.

**-హరిత హోటల్ వద్ద..**

హరిత హోటల్ వద్ద మేనేజర్ సురేష్ వారి సిబ్బదితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**-ఈఓ కార్యాలయం వద్ద..**

శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారి కార్యనిర్వహణా ధికారి కార్యాలయం ముందు శ్రీ



కాళేశ్వర-ముక్తీశ్వర దేవ స్థానం ఛైర్మనన లింగంపల్లి శ్రీనివాస్ రావు జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గాతాలాపన చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈఓ ఎస్. మహేష్, ధర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడి రాంరెడ్డి, సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగుల సేవలను కొనియాడిన అధికారులు

**-మానసిక దివ్యాంగ పిల్లలకు చాక్లెట్ల అందజేత**

**మహముత్తారం, జనవరి 26, ప్రభాతవార్త**

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం భూపాలపల్లి హెచ్‌యంఆర్‌డియస్ మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో విద్యార్తులతో మహముత్తారం యంపిడిఓ పెద్ది



ఆంజనేయులు, తాసీల్దార్ డి.శ్రీనివాస్, జిల్లా హర్టికల్చర్ అధికారి సంజీవరావులు పిల్లలకు చాక్లెట్స్ ఇచ్చి వారితో కాసేపు గడిపారు. ఈసందర్భంగా యంపిడిఓ ఆంజనేయులు మాట్లాడుతూ..మానసిక దివ్యాంగుల కేంద్రం నిర్వాహకురాలు రజిత కేంద్రంలో ఉన్న పిల్లలను తన పిల్లలుగా భావించి సేవలు చేయడం అభినందనీయమని వారు కొనియాడారు.




## ఘనంగా గణతంత్ర వేడుకలు



**మహముత్తారం, జనవరి 26, ప్రభాతవార్త**

మహముత్తారం మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలో 75వ గణతంత్ర వేడుకలను తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ శ్రీనివాస్ త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సుధాకర్ దాసరి, మండల పరిషత్ కార్యాలయంలో యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, పిఏసిఎస్‌లో ఛైర్మన్ సోమ శాంతకుమార్, జడ్పీహెచ్ఎస్‌లో అనిల్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పక్కల సడవలి, ప్రైవేటు పాఠశ్శాలలో ప్రిన్సిపాల్ రాంచందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడి కీర్తి, గ్రామ పంచాయతీలో సర్పంచ్ మందల లత రెడ్డి, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ పంచాయతీలలో ఘనంగా గణతంత్ర వేడుకలను నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పల్లె పల్లెల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**-పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు**




**మల్హార్‌రావు, జనవరి 26, ప్రభాతవార్త**

మండలంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలకేంద్రమైన తాడిచర్లతో పాటుగా గ్రామ గ్రామాన, పల్లె పల్లెల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నరసింహమూర్తి, తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ పి.శ్రీనివాస్, కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వడ్లకొండ నరేష్, పిహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ రాజు, పిఏసిఎస్‌లో ఛైర్మన్ చెప్యాల రామారావు, అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో, కుల సంఘాల ఆధ్వర్యంలో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు.

## సుంకర రమేష్‌ను సన్మానించిన సర్పంచ్ నరేష్

**కాటారం, జనవరి 26, ప్రభాతవార్త**



మండలంలోని ధన్వాడ గ్రామం నుంచి వైద్య రత్న అవార్డుకు ఎంపికైన డాక్టర్ సుంకర రమేష్‌ను శుక్రవారం ధన్వాడ సర్పంచ్ జంగిలి నరేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ జంగిలి రజిత-రమేష్, వార్డు మెంబర్లు భోగే రాజేందర్, మాజీ సర్పంచ్ కారెంగల తిరుపతి గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసిలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

**ప్రభాతవార్త- బాలసముద్రం:**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ వన్ డిపోలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిపో మేనేజర్ వంగాల మోహన్‌రావు, జాతీయ జెండా ఆవిష్కరించి ఉద్యోగులకు అందిరకి గణతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ ఉద్యోగులు కష్టపడి మేడారం జాతరను విజయవంతం చేయాలని కోరారు. సంస్థ డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రైవింగ్ సేఫ్టీ రూల్స్ పాటిస్తూ ప్రయాణికులను తమ గమ్యస్థానానికి భద్రంగా చేర్చాలని ఆయన కోరారు. తమ విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులు అందరికి ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు.

**రీజినల్ మేనేజర్ కార్యాలయంలో....**
టిఎస్ఆర్‌టిసి వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో 75వ గణతంత్ర వేడుకలు రిజనల్ మేనేజర్ శ్రీలత జాతీయ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేడారం జాతరకు లక్షలాది భక్తులు వస్తున్నారని వారిని గమ్యస్థానాల్లో చేర్చుటకు డ్రైవర్లు సేఫ్టీగా బస్సు నడిపి గమ్యస్థానాలు చేర్చాలని తద్వారా ఆర్టీసికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి రీజినల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్, డిప్యూటి రీజినల్ మేనేజర్ మాధవరావు, పీవో రామ్మోహన్, ఏవో లావణ్య, సెక్యూరిటీ ఎస్ఐ రాజిరెడ్డి, ఆర్ఎంపిఎ రమేష్, ఆర్ఎం ఆఫీస్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



**హన్మకొండ డిపో కార్యాలయంలో....**
హన్మకొండ డిపోలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డిపో మేనేజర్ ధరమ్‌సింగ్ జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నజిమాబేగం, సూపర్వైజర్లు, కార్మికనాయకులు, ఎస్.కే.వై.పాషా, ఎండిగౌస్, కార్మికులు పాల్గొన్నారు.




## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బెస్ట్ సోషల్ ఆక్టీవిస్ట్‌గా ఈవి.శ్రీనివాసరావు



**ప్రభాతవార్త- సుబేదారి:**
జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో హనుమకొండ కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అద్యక్షులు కలెక్టర్ సిక్తాపట్నాయక్, శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, సిపి అంబర్‌కిషోర్‌ఝా చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఈవి మాట్లాడుతూ ఈ ప్రశంస పత్రం ద్వారా బాధ్యత మరింత పెరిగిందని అందరి సహకారంతో ఇంకా సమాజ సేవలో ముందుంటానని తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

**-హామీల అమలుకు ప్రత్యేక కార్యచరణ**
**-ఆదాయాన్ని పెంచుతాం,సభ్యులకు పంచుతాం**
**-గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు**



**ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:**
గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ సభ్యులు అభివృద్ధి,సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు.గణతంత్ర్య దినోత్సవ వేడుకలు గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఆవరణలో శుక్రవారం ఘనంగా జరిగాయి.ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు జాతీయ జెండా ఎగురవేసి అనంతరం మాట్లాడారు.గత కమిటీ లెక్కలు సరిగా ఇవ్వకపోవడం,గత కమిటీ ఒక్క రూపాయి కూడా మిగల్చలేదని,అలాంటి పరిస్థితి తాము పరిపాలన చేపట్టామన్నారు.గత కమిటీ పాలనలో కొన్ని అవకతవకలు జరిగాయని,వాటని సరిదిద్దటం కోసం యూనియన్ నేతలతో కలసి పూర్వ కమిటీతో చర్చించేందుకు దాదాపు 8 నెలల సమయం వృధా అయిందని చెప్పారు.తర్వాత అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ తదితర కారణాలతో సభ్యులకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంలో కొంత ఆలస్యం జరిగింద న్నారు. ప్రెస్ క్లబ్ ఆదాయాన్ని పెంచడం, సభ్యులకు పంచడం కోసం పూర్తి పారదర్శక పాలన కొనసాగిస్తున్నామన్నారు.ఎన్నికల హామీలను ఫిబ్రవరి నుంచి అమలుకు కార్యచరణ రూపొందిస్తామని వేముల నాగరాజు అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రెస్ క్లబ్ కమిటీ ప్రత్యేకంగా రూపొందించిన గుర్తింపు కార్డులను కూడా అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు దాసరి కృష్ణారెడ్డి, మదన్ మోహన్, గడ్డం కేశవమూర్తి, వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, ఉపాధ్యక్షులు బొడిగే శ్రీను, అల్లం రాజేశ్ వర్మ, యాంసాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు వలిశెట్టి సుధాకర్, బూర్ల నరేందర్, పొడిశెట్టి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పరపతి సంఘం సభ్యులకు గోల్డ్ కాయిన్స్ అందజేసిన ఎమ్మెల్యే



**ప్రభాతవార్త- సుబేదారి:**
హన్మకొండ సుబేదారిలో నేడు ప్రగతి పరపతి సంఘం 10వ వార్షికోత్సవం సందర్భంగా బోనాల సత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా స్థానిక కార్పొరేటర్ మానస రాంప్రసాద్ హాజరై పరపతి సంఘం సభ్యులకు గోల్డ్‌కాయిన్స్ అందజేశారు. అనంతరం ప్రగతి పరపతి సంఘం సభ్యులు ఎమ్మెల్యేని సన్మానించారు.

# ఘనంగా 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పర్వతగిరి, జనవరి 26, ప్రభాతవార్త**



పర్వతగిరి మండల కేంద్రంలోని 75వ గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి అంబేద్కర్, గాంధీ చిత్ర పటాలకు గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, బోట్ల మహేంద్ర, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకన్న, వార్డ్ సభ్యులు చింతపట్ల కవిత, బోట్ల పద్మ, బోట్ల గౌరమ్మ, అక్కల రేణుక, నాగుల బాబు, కాంటెమ్ ఏకాంతం, నూనె ఏకాంతం, చిన్నపెల్లి కుమార్, బోట్ల కిష్టయ్య, జంగా లింగమూర్తి, కార్యదర్శి రఘు, మెడిచేట్టి కరుణాకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ మరియు టిఎస్ మోడల్ స్కూల్‌లో..**
పర్వతగిరి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ మరియు టిఎస్ మోడల్ స్కూల్‌లో 75వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహిoచిన ఆటలా పోటీలో విజేతలకు బహుమతులు గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు, ఎంపీటీసీలు మాడుగుల రాజు, బోట్ల మహేంద్ర, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, మాజీ ఎంపీపీ రంగు రజిత, జెడ్పిహెచ్ఎస్ ప్రిన్సిపాల్ రమేష్,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు ఉన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలి,అలాగే చదువతో పాటు క్రీడా రంగంలోను ముందజంలో ఉండాలి అని అన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ప్రభాతవార్త-కరీమాబాద్:**



వరంగల్ బస్టాండ్ నందు వరంగల్-2 డిపో మేనేజర్ సురేష్ జెండాను ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ బస్టాండ్ ఎస్ఎం వెంకటేశ్వర్లు, సెక్యూరిటీ సిబ్బంది భిక్షపతి, లక్సమన్, కాంట్రాక్టర్ సీతయ్య, స్వీపర్లు పాల్గొన్నారు.

**కాశీబుగ్గలోని వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకులో...**
రాజ్యాంగం అమల్లోకి వచ్చి నేటితో 75 ఏళ్లు.ఈ సందర్భంగా 75వ గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకోని కాశీబుగ్గలోని వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకులో బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## పోలీస్ శాఖ నుండి ఉత్కృష్ట సేవ పథక, ప్రశంసా పథకాలు అందుకున్న రాజేందర్‌రెడ్డి



**ప్రభాతవార్త- సుబేదారి:**
హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్‌లో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు సేవా పత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా పోలీస్ శాఖ నుండి టాస్క్‌ఫోర్స్‌లో పనిచేస్తున్న ఎడెల్లి రాజేందర్‌రెడ్డికి అత్యుత్తమ ప్రదర్శన కనబరచడం వల్ల పోలీస్‌శాఖ నుండి ఉత్కృష్ట సేవా పథకం, ప్రశంసా పత్రాలను కలెక్టర్ సిక్తాపట్నాయక్, పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా సంయుక్తంగా అందజేశారు. రాజేందర్‌రెడ్డి విధి నిర్వాహణలో బాధ్యతగా వ్యవహరిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ స్పోర్ట్స్ పర్సన్‌గా



జాతీయ స్థాయిలో పాల్గొన్నారు. పలుమార్లు ప్రశంసా పత్రాలను కూడా అందుకొని వివిధ విభాగాల్లో పనిచేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. రాజేందం రెడ్డి మాట్లాడుతూ ఈ పతకాల వల్ల తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.




# సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కి ములుగు జిల్లా విద్యార్థులు

**జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్**

**ములుగు, జనవరి 26, ప్రభాతవార్త :** సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కి ములుగు జిల్లా విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ తెలిపారు. జిల్లా స్థాయిలో జనవరి 18,19,20 వ తారీఖులలో నిర్వహించిన ఆన్‌లైన్ సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్నా పాఠశాల విజేతలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపడం జరిగిందని, రాష్ట్ర స్థాయిలో పోటీలు ఈ నెల 22,23,24 తారీఖున ఆన్‌లైన్ లోనే జరిగిందని అన్నారు. ఈ పోటీల తర్వాత స్థాయి అయిన సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కి ములుగు జిల్లా నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామన్నగూడెం విద్యార్థుల ప్రాజెక్టులు రెండు ఎంపిక కావడం





విశేషమని మరియు అందులో నుండి ఒకటి జాతీయ సైన్స్ ఫెయిర్ కి కూడా ఎంపిక కావడం జరిగిందని పేర్కొన్నారు. ఎంపికైన మొదటి ప్రాజెక్టు గ్రూపు కింద 9వ తరగతికి చెందిన మైథిలీ, రక్షితలు ప్రదర్శించిన ఏఐ బేస్డ్ ఇంటెలిజెంట్ ఆల్కహాల్ డిటెక్షన్ అలారం సిస్టం ఫర్ డ్రైవర్స్ ప్రాజెక్టు ఎంపికైంది. రెండవ ప్రాజెక్టు కింద ఎనిమిదో తరగతికి చెందిన బి. మనీష ప్రదర్శించిన వాయిస్ యాక్టివేటెడ్ హెయ్ అండ్ లో హార్ట్ బీట్ అండ్ పల్స్ ట్రాకింగ్ సిస్టం ఎంపిక కాబడిందని ఆయన తెలిపారు. వీరు ఈ నెల 28 నుండి ఫిబ్రవరి ఒకటవ తారీఖు వరకు విజయవాడలో జరగబోయే సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ ప్రదర్శనకు హాజరు కావాల్సి ఉంటుందని, ఇందుకు గాను వీరు 27వ తారీఖు రిపోర్టు చేయాల్సి ఉంటుందని జయదేవ్ వివరించారు. ఈ సందర్భంగా విజేతలకు మరియు వారిని ప్రోత్సహించిన గైడ్ టీచర్ బి. శ్యాం సుందర్ రెడ్డిని, ప్రధానోపాధ్యాయుడు కొయ్యడ మల్లయ్య, జిల్లా విద్యాశాఖ పక్షాన జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ అభినందనలు తెలిపారు.

# మేడారానికి జాతీయ హోదా కల్పించాలి

**ఆసియాలోనే అత్యంత పెద్ద జాతర**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవచూపాలి**

**టిఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షుడు పోలు రాజు**



**ములుగు, జనవరి 26, ప్రభాతవార్త :** ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళాగా పిలువబడే శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని టీఎన్‌జీఓస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు తెలిపారు. గిరిజన ఆరాధ్య దైవమైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు సుమారు 700 ఏళ్ల చరిత్ర కలిగి ఉంది. 1940 వ సంవత్సరం నుండి చిలుకల గుట్ట మీదుగా జరిగే జాతరకు గిరిజనులు మాత్రమే హాజరయ్యే వారని, కాలక్రమేనా అన్ని కులాల ప్రజలు హాజరవుతూ తన భక్తి భావాన్ని చాటుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ జాతరకు మన రాష్ట్రంతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వస్తారని తెలిపారు. తెలంగాణకు ప్రక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తండోపతండాలుగా జాతరకు వస్తారని అన్నారు. 1968 వ సంవత్సరంలో రాష్ట్ర పండుగగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మేడారం ను గుర్తించిందని, 2008 వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జాతర సమయంలో ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదని తెలిపారు. అలహాబాద్‌లో జరిగే కుంభమేళా తర్వాత అత్యంత మహా జాతరగా సాగుతున్న శ్రీ సమ్మక్క సారలమ్మ మేడరం ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి జాతీయ హోదా కల్పించాలని పోలు రాజు కోరారు.

# ప్రతి ఒక్కరు రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలి

**ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**




**ములుగు, జనవరి 26, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ములుగు మండలంలోని బరిగలాని పల్లె గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జరిగిన 75 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె యావత్ ములుగు జిల్లా ప్రజలకు, ఉద్యోగస్తులకు, యువకులకు, విద్యార్థులకు, మేధావులకు, అభిమానులకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం రోజున మన రాజ్యాంగ కర్తలను స్మరించుకుంటూ వారి బాటలో నడిచి దేశ అభ్యున్నతికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లత నర్సింగ రావు, డీసీఈబి సెక్రటరీ విజయమ్మ, ప్రియనేస్తం ట్రస్టు వ్యవస్థాపకులు పింగిలి నాగరాజు, ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న తదితరులు పాల్గొన్నారు.

# ములుగు సబ్ రిజిస్ట్రార్

**కార్యాలయం రిపబ్లిక్ డే వేడుకలు**

**జెండా ఎగురవేసిన సబ్ రిజిస్ట్రార్ డి.సుజాత**



**ములుగు, జనవరి 26, ప్రభాతవార్త :** ములుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 75 వ రిపబ్లిక్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. సబ్ రిజిస్ట్రార్ డి. సుజాత త్రివర్ణ పతాకం ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మంగపేటలో ఘనంగా గణతంత్ర దినోత్సవవేడుకలు

**జెండావిష్కరణ చేసిన అధికారులు**

**వృద్ధాశ్రమంలో స్వీట్ల పంపిణీ చేసిన ఎస్ఐ**

**మంగపేట జనవరి26, ప్రభాతవార్త**

మంగపేట మండలంలో గణతంత్ర దినోత్స వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మంగపేట తహశీల్దార్ కార్యాలయంలో వీరస్వామి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రవికుమార్, ఎంపీడిఓ కార్యాలయంలో, వ్యవసాయ కార్యాలయంలో ఎఓ చేరాలు, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో, గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో, రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అదే విధంగా మంగపేట జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గూళ్ళ వెంకటయ్య, బ్యాంకుల్లో తదతర కార్యాలయాల్లో జెండావిష్కరణ చేశారు. మంగపేట మండల కేంద్రంలోని కొమురగిరి సామ్రాజ్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఎస్ఐ బియ్యం, స్వీట్లు పంపిణీ చేశారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు.



# రామన్నగూడెం జెడ్పిహెచ్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



**ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:** 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ రామన్నగూడెం పాఠశాలలో స్వాతంత్ర సమరయోధులకు నివాళులు అర్పించి, తదనంతరం జెండా ఎగురవేసి విద్యార్థులకు, హాజరైన గ్రామ ప్రజలకు పాఠశాల హెడ్ మాస్టర్ కొయ్యడ మల్లయ్య గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ్డ కృష్ణ, ఉపసర్పంచ్ దోమల మహేష్, ఎంపీటీసీ అల్లి సుమలత శ్రీనివాస్, గ్రామ పెద్దలు యువత, ఉపాధ్యాయులు డి.సూర్యనారాయణ, కె.భూమిరెడ్డి, పి.రమాదేవి, పి.సంధ్య, అవంతిక, జివి రమణ, రాంబాబు, జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రిపబ్లిక్ వేడుకలు

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** కన్నాయిగూడెం మండలంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సలీం రిపబ్లిక్ దేను పురస్కరించుకొని మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. అదేవిధంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సురేష్ జెండా ఎగరవేయగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పని చంద్ర జెండా ఎగరవేశారు. అలాగే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ అభినవ్ త్రివర్ణ పథకాన్ని ఎగరవేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి.అప్సర్ పాషా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య రిపబ్లిక్ డే సందర్భంగా త్రివర్ణ పథకాన్ని ఎగరవేశారు. అలాగే మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.



# లక్ష్మీదేవిపేట ముదిరాజు కమ్యూనిటీ హాలులో 75 వ రిపబ్లిక్ డే ఉత్సవాలు

**జెండా ఎగురవేసిన చైర్మన్ సాద శంకర్**



**ములుగు, జనవరి 26, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో మత్స్య సహకార సంఘం కమ్యూనిటీ హాలులో సంఘం చైర్మన్ సాద శంకర్ ఆధ్వర్యంలో 75 వ రిపబ్లిక్ డే ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. చైర్మన్ శంకర్ మొదట త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి ఒక్కరు రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం కార్యదర్శి రెడ్డి సాంబయ్య, వైస్ చైర్మన్ గొంగు సారంగపాణి, డైరెక్టర్లు మధుకర్, గొడుగు సదయ్య, ముదిరాజు సంఘం నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ ఎంబటి సదయ్య, మత్స్య సహకార సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు ఎంబటి మమత, కార్యదర్శి మామిండ్ల మేఘన, డైరెక్టర్లు ఏదుల స్వాతి, పంజావేని స్వరూప, దయ్యాల సోమలక్ష్మి, జోడు సూరక్క, జోడు సమ్మక్క, ఉపాధ్యక్షురాలు గుండ్ల మల్లేశ్వరి, గుండ్ల సాధన పాల్గొన్నారు.

# జగ్గన్నపేటలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

**జెండా ఎగురవేసిన సర్పంచ్ సువర్ణరాణి సాంబయ్య**



**ములుగు, జనవరి 26, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ నూనేటి సువర్ణ రాణి సాంబయ్య ఆధ్వర్యంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ సువర్ణ సాంబయ్య జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, వార్డు సభ్యులు, గిరిజన ఆశ్రమ పాఠశాల, గిరిజన కళాశాల మరియు ప్రాథమిక పాఠశాల అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జాతర పనులు తొందరగా పూర్తి చేయండి

-జంపన్న వాగు, ఆర్టీసీ వై జంక్షన్, స్థాన గట్టలు, పార్కింగ్ పనులు పరిశీలన
-దైవదర్శనం భక్తులకు సునయాసంగా ఉండేటట్లు చూడాలి
-జాతర పనులు జనవరి చివరి నాటికి పూర్తి చేయండి
-భక్తులకు ఇబ్బంది లేకుండా అందుబాటులోకి రావాలి
-శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్క అధికారులకు ఆదేశం







**మేడారం ప్రభాతవార్త:**
జాతర పనులు తొందరగా పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. మేడారాన్ని శుక్రవారం సందర్శించి, తొమ్మిది శాఖల అధికారులు భక్తుల కోసం చేపట్టిన పనులను పరిశీలించారు. జంపన్నవాగులో చేపట్టిన నాళ్ళల ఏర్పాటు, వాగులో ఇసుక చదును పనులను పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా బావులలో పూడిక తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఊరట్టం క్రాస్ వద్ద నడుస్తున్న సీసీ రోడ్ పనులను పరిశీలించారు. ఊరట్టం వైపు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, చెప్పట్టిన పనులు పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోను ఆదేశించారు. అంతేకాకుండా జంపన్న వాగు వెంబడి కన్నెపెల్లి, కొత్తూరు, ఏరియాలలో ఏర్పాటు చేస్తున్న పనులు తొందరగా అందుబాటులోకి రావాలన్నారు.

**-కన్నెపెల్లి సారలమ్మ గుడి పరిశీలన, భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి**

కన్నెపెల్లిలోని సారలమ్మ గుడిని మంత్రి సీతక్క అధికారులతో కలిసి సందర్శించారు. గుడి చుట్టు గల ప్రహరీ గోడకు రంగులు వేయాలని, భక్తులు వస్తున్నందున లైట్లు ఏర్పాటు చేయాలని, భక్తులు గుడి వద్ద విడిధీ చేస్తారని, త్రాగు నీరు, మరుగుదొడ్ల పనులను అందుబాటు చేయాలని అన్నారు. కన్నెపెల్లిలోని సారలమ్మ గుడి పరిసరాలలో చేపట్టిన పనులు అందుబాటులోకి తెస్తే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. రాత్రి వేళల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా ఐ మాస్ లైట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. దారి పోడవున త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసినట్లయితే దహం వేసినప్పుడు త్రాగు సరఫరా అందుబాటులో ఉంటుంది అన్నారు. ఏమైన సమస్యలు ఉన్నట్లయితే సారలమ్మ పూజారులు, అధికారుల దృష్టికి తేస్తే పరిశీలించాలని అన్నారు. మేడారంలో ఏర్పాటు చేసినట్లుగానే ఇక్కడ కూడా పనులు సమర్ధవంతంగా ఉండాలన్నారు.

**-జనవరి చివరిలోగా పనులు పూర్తి కావాలి**

జాతర సందర్భంగా చేపట్టిన పనులన్ని ఆలస్యం కాకుండా జనవరి చివరిలోగా ప్రగతిలోకి రావాలని, ఆ పనులన్ని సెక్టోరియల్ అధికారులు చూసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ, ఐటీడీఏ పీవో అంకిత్ ఈ పనుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తులు తెలంగాణ ప్రాంతం నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి బాగా వస్తున్నందున బుధ, గురు, ఆది వారాలలో కాకుండా మిగతా రోజులలో కూడా భక్తుల రద్దీ పెరుగుతుందని, సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఆమె వెంట ఐటీడీఏ ఏపీవో వసంతరావు, జిల్లా ఎస్పీ అంబరేష్, ములుగు డిఎస్పి రవీందర్, ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్, ఎండోమెంట్, రెవెన్యూ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, డిపిఓ వెంకయ్య, ఇతర శాఖల అధికారులు వెంట ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**చెన్నారావుపేట, జనవరి 26, ప్రభాతవార్త**
మండలంలోని సూరిపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన కొలిపాక సాంబయ్య దశదిన కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు డ్యాగల శ్రీనివాస్ పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర నాయకులు సంగెం రమేష్, జిల్లా నాయకులు గాదె భద్రయ్య, చెన్నారావుపేట అధ్యక్షులు ఉప్పుల బిక్షపతి, ఉపాధ్యక్షులు సంగెం రాంచంద్రు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## 27న చెకుముకి టాలెంట్ టెస్టు

**గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త**
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 27న గూడూరు బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించనున్నట్లు చెకుముకి కన్వీనర్ తెలిపారు. మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కెజిబివి, టిఎస్ఎంఎస్, ఎంజెపి, ఆశ్రమోన్నత పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఈ టాలెంట్ టెస్టులో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. తెలుగు, ఆంగ్ల మాద్యమాల నుండి ప్రతి విద్యాసంస్థ నుండి ఒక్కొక్క విద్యార్థిని ఈ టాలెంట్ టెస్టుకు పంపించే విధంగా ఆయా విద్యాసంస్థల హెచ్ఎంలు ఏర్పాట్లు చేయాలని కోరారు. ఆరోజు ఉదయం 10 గంటలకు టాలెంట్ టెస్టు ప్రారంభమవుతుందని తెలిపారు.

## గంగారంలో గణతంత్రదినోత్సవ వేడుకలు

**గంగారం, జనవరి 26, ప్రభాతవార్త**



ఏజెన్సీలోని గంగారం మండలంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సువర్ణపాక సరోజన జగ్గారావు, ఎంపిడో అపర్ణ, తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ రాము, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ దిలీప్, అటవీకార్యాలయంలో ఎఫ్ఆర్వో చలపతిరావు, కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు ఇర్ప సూరయ్యలు జాతీయ జెండాలను ఎగురవేసారు. అదేవిధంగా పలు విద్యాసంస్థల్లో ఆయా హెచ్ఎంలు జాతీయజెండాలు ఆవిష్కరించారు.

## కృష్ణవేణి ప్రతిభ పాఠశాలలో గణతంత్ర వేడుకులు

**పోచమ్మ మైదాన్, జనవరి 26, ప్రభాతవార్త**



వరంగల్ మహానగరం 22వ డివిజన్ దేశాయపేట్ రోడ్డులో గల కృష్ణవేణి ప్రతిభ పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆధర్వ ర్యంలో విద్యార్థులతో సమాజాన్ని జాగృత పరిచే సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడా పోటీలు, నృత్యాలు, పాటలతో ఆహుతులను అలరించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే ప్రస్తుతం మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యమని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.కళ్యాణ్‌రామ్, ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## అధికారులకు ప్రశంసాపత్రాలు

**గంగారం, జనవరి 26, ప్రభాతవార్త**



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గంగారం మండలానికి చెందిన పలువురు ప్రభుత్వ అధికారులు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈమేరకు శుక్రవారం మహబూబా బాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, ఎస్పి సంగ్రామ్‌సింగ్‌ల చేతుల మీదుగా వారు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. మండలపరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ధనలక్ష్మి, ఎంపిఓ సత్యనారాయణ, విద్యుత్‌శాఖ లైన్‌మన్ ఉమామ హేశ్వర్, పంచాయతి కార్యదర్శి రాములు, పలువురు ఎఫ్‌బిఓలు ప్రశంసాపత్రాలు అందుకున్న వారిలో ఉన్నారు.

## హైస్కూల్‌లో గణతంత్ర దినోత్సవం



**కేసముద్రం, జనవరి 26, ప్రభాతవార్త**
కేసముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈమేరకు పాఠశాల హెచ్ఎం బి రాజు జాతీయపతాకావిష్కరణ చేసారు. ఈ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ భట్టు శ్రీనివాస్ పాఠశాల ప్రాంగణంలో సౌకర్యాల ఏర్పాటుకు హామీ ఇచ్చారు. పాఠశాల ప్రాంగణలో ఏర్పాటు చేసిన వేదికకు తన తల్లిగారి జ్ఞాపకార్థం రూఫ్‌టాప్ వేయిస్తామని, శాశ్వత టెంటు సౌకర్యం ఇప్పిస్తామని తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పలు కళాప్రదర్శనలు ఇచ్చారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో పాటు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**కేసముద్రం, జనవరి 26, ప్రభాతవార్త**
కేసముద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో లయన్స్‌క్లబ్ మండల శాఖ ఆధ్వర్యంలో హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు బెజ్జం ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యలో తన అన్న బ్రాహ్మణకొత్తపల్లికి చెందిన బెజ్జం భిక్షం జ్ఞాపకార్థం ఈ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన హంగర్ రిలీఫ్ కార్యక్రమం శుక్రవారం నాటికి 26వ రోజుకు చేరుకుందని అన్నారు. దీనికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు శ్రీరాములు, శ్రీహరి, నర్సయ్య, కరుణాకర్, పాల్గొన్నారు.

## కుర్చీలు అందజేసిన విశ్రాంత ఉపాధ్యాయుడు

**గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త**



తమ స్వంత ఊరి పాఠశాలకు చెందిన విద్యార్థులు తరగతి గదుల్లో కింద కూర్చొని చదువుకోవడం చూసిన విశ్రాంత ఉపాధ్యాయుడు తన వంతుగా కొన్ని కుర్చీలు బహుకరించిన సంఘటన శుక్రవారం మండలంలోని భూపతిపేట గ్రామంలో జరిగింది. ఆ గ్రామానికి చెంది విశ్రాంత ఉపాధ్యాయుడు సట్ల వీరయ్య, శారద దంపతులు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల కొరకు శుక్రవారం 30 కుర్చీలు అందజేసారు. తాను తన చిన్నతనంలో చదువుకున్న పాఠశాలకు తనవంతుగా ఏదైనా సాయమందించాలన్న ఆలోచనతో కుర్చీలు అందజేసినట్లు సట్ల వీరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల కవితఅశోక్, హెచ్ఎం గోపిలతో పాటు పలువురు గ్రామస్తులు, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

# అవినితి అరోపణలతో కోర్టు మెట్లెలెక్కిన అధికారికి ఉత్తమ అవార్డా ?

**-గత కొద్దిరోజుల క్రితం హైకోర్టు మెట్లు కూడా ఎక్కాడు**
**-జిల్లా కోర్టులో జర్నలిస్టులు పెట్టిన కేసు కూడా కొనసాగుతుంది**
**-ఉన్నతాధికారులు విషయాలన్ని తెలిసికూడా అవార్డు ఎలా ఇచ్చారో**
**-ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న అధికారులు,ప్రజలు**

*మహబూబాబాద్,జనవరి26,ప్రభాతవార్త*

గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అయితే ఆయా శాఖలల్లో ప్రతిభ కనబర్చిన వారికి ఉత్తమ అవార్డులు అందజేశారు. ఇందులో భాగంగా జిల్లా పౌరసంబంధాలశాఖ లో పనిచేస్తున్న ఒక అధికారికి అవార్డు ప్రకటించడం ఒక్కసారిగా అధికారులు, జర్నలిస్టులు, ప్రజలు ఆశ్చర్యానికి లోనై య్యారు. సదరు అధికారిపై ఒ పక్క కేసులు కొనసా గుతుంటే మరో పక్క ఉత్తమ అధికారిగా అవార్డు ఇవ్వడంతో అసలు అవార్డులు ఏ విధంగా ఇస్తున్నారు అనే అనుమానం ప్రజల్లో వ్యక్త మవు తుంది. సాక్షాత్తు రాష్ట్ర హైకోర్టు, మహబూ బాబాద్ జిల్లా కోర్టుల నుండి కోర్టు నోటీసులు కూడా వెల్లిన సంగతి జిల్లా ఉన్నతాధికారులకు కూడా తెలిసిన విషయమే. అయినా ఈ అధికారికి ఏ ప్రతిభ కనబర్చాడని అవార్డు ఇచ్చారో అని కొంత మంది అధికారులు సైతం అవాక్కవు తున్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే జర్నలిస్టులకు ఇవ్వాల్సిన సమా చారాన్ని కూడా సరైన సమయంలో ఇవ్వడం లేదని అదేవిధంగా తనకు అనుకూలంగా జర్నలిస్టులకు మాత్రమే సమాచారం ఇస్తున్నారని పలువురు జర్నలిస్టులు ఆరోపిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలంలో కూడా అనేక అరోపణలు ఎదు ర్కొంటు న్నాడు.. తనకు నచ్చిన వారికి ఇళ్లస్థలాలు కేటా యించిన తన వైఖరిని బయట పెట్టిన విషయం విదితమే. ఇలాంటి అధికారులకు ఉత్తమ అధికారి అవార్డులు ఇవ్వడంతో నిజమైన పనిచేసే అర్హులైన అధికారులను అవమా నించినట్లేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# ములుగులో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అపశృతి

**జాతీయ జెండా పోల్‌కు విద్యుత్ వైర్లు తగిలి ఇద్దరు యువకుల మృతి**
**ములుగులో అలుముకున్న విషాదచాయలు**
**కుటుంబ సభ్యులన పరామర్శించిన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క**
**ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటన**
**తక్షణ సహాయం కింద రూ. 10 వేలు అందజేసిన మంత్రి**

*ములుగు, జనవరి 26, ప్రభాతవార్త :*

ములుగులో జరిగిన 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అపశృతి జరిగింది. జాతీయ జెండాకు విద్యుత్ వైర్లు తగిలి ఇద్దరు యువకులు అక్కడిక్కడే మరణించగా, ఒక యువకుడు గాయాలతో ప్రాణాపాయం నుండి బయట పడ్డాడు. ఈ విషాదకర సంఘటనలో బోడ అంజిత్ (35), ల్యాడ విజయ్ (25) లు మృతి చెందారు. వివరాలలోకి వెళితే.., 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ములుగులో జిల్లా కేంద్రానికి చెందిన యువకులు ఎస్సీ కాలనీలోని శివాలయం ఎదురుగా బోడ అంజిత్ కుమార్, ల్యాడ విజయ లు తన మిత్రులతో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో ఉన్న



జెండా రాడ్ చిలుము పట్టిపోగా దానిని తొలగించి దాని స్థానంలో కొత్త పైపు ఏర్పాటు చేసేందుకు అందులో గడ్డపార పెట్టి పైపును అమరుస్తున్న క్రమంలో పైపు ఒక వైపు ఒరిగి ప్రక్కనే ఉన్న విద్యుత్ వైర్లకు తగిలి విద్యుత్ సరఫరా కారణంగా షాక్ గురై బోడ అంజిత్ కుమార్, ల్యాడ విజయలు అక్కడికక్కడే మృతి చెందగా, కళ్యాణ చక్రి స్వల్ప గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుడు ల్యాడ అంజిత్ కుమార్ సెంట్రింగ్ పని చేసు కుంటూ తన భార్య, ముగ్గురు పిల్లలను పోషించు కుంటు న్నాడు. ల్యాడ విజయ్ డిగ్రీ పూర్తి చేసి స్తానికంగా థంప్సప్ గోదాంలో పనిచేస్తున్నాడు. విషయం తెలుసుకున్న పంచాయతీ రాజ్ గ్రామీణా భివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) ఆసుపత్రికి చేరు కొని మృతి చెందిన యువకుల మృత దేహాలను పరిశీలించి, వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి ఓదా ర్చారు. ఒక్కొక్కరి కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. తక్షణ ఆర్థిక సహాయం కింద ఒక్కొక్క కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సంద ర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రిపబ్లిక్ డే వేడుకలకు ఏర్పాటు చేస్తున్న క్రమంలో విషాదకర సంఘటన జరుగడం దురదృష్ట కరమని అన్నారు. ఈ సందర్భంగా ఆమె వెంట కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, రియాజ్ మీర్జా తదితరులు ఉన్నారు.

**కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులు...**

ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జాతీయ జెండా పైపుకు విద్యుత్ సరఫరా జరిగి



ఇద్దరు యువకులు మృతి చెందడటంతో వారి తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంత మయ్యారు. చేతికందిన కొడుకులు రిపబ్లిక్ డే ఉత్స వాల్లో కళ్ల ముందే విఘత జీవులు కావడంతో వారి కుటుందబ సభ్యులు తట్టుకో లేకపోతున్నారు.

**కుటుంబ సభ్యలకు జడ్పీ చైర్మన్, ములుగు ఎంపీపీ పరామర్శ...**

మృతుల కుటుంబ సభ్యులను ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, సర్పంచ్ బండారి హరినాథ్ నిర్మలలు మృత దేహాలను చూసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాన్ని వ్యక్తం చేశారు.

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

*జనగామ టౌన్, జనవరి 26 ప్రభాతవార్త :*



75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో యశ్వంతాపూర్ ఎంపీయుపీఎస్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న బాలుడు విక్కీ తబలాను అద్భుతంగా వాయించాడు. అలాగే లింగాలఘణపురం కేజీబీవీ విద్యార్థుల నృత్యం అలరించింది. అనంతరం జనగామకు చెందిన మైత్రేయ కూచీపూడి కళాక్షేత్రం చిన్నారుల నృత్యప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. పెంబర్తి ఎంజేపీటీబీసీ పాఠశాల, కళాశాల, జనగామకు చెందిన ఏకశిల ఉన్నత పాఠశాల, చంపక్‌హిల్స్‌లోని న్యూక్రియేషన్ ఉన్నత పాఠశాలల విద్యార్థుల నృత్యాలు అలరించాయి. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలసదనం విద్యార్థుల నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డీఏవో వినోద్‌కుమార్ ఆలపించిన పాట ఎంతగానో ఆకట్టుకుంది. ఈమేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి బృందాలు ఆలపించిన పాటలు ఎంతో స్ఫూర్తిని నింపాయి. ఈసందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులను కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అభినందించారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ రోహిత ్సింగ్, పింకేశ్‌కుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందచేశారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.సుహాసిని, జీడ్పీసీఈవో అనిల్‌కుమార్, ఏవో రవీందర్, సీపీఓ ఇస్మాయిల్, ఆర్డీవో మురళీకృష్ణ, డీఈవో కె.రాము, డీఐఈవో శ్రీనివాస్, డీడబ్ల్యువో జె.జయంతి, డీసీఎస్‌వోరోజారాణి, డీఏవో వినోద్‌కుమార్, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే మురళినాయక్**

*మహబూబాబాద్,జనవరి26,ప్రభాతవార్త*



75వ గణతంత్ర దిదనోత్సవ వేడుకలను శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని నర్సంపేట బైపాస్‌రోడ్డులో టిపిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా ఈ రోజు గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నామన్నారు. నాటి త్యాగదనులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజి పట్టణ అద్యక్షుడు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, మైనార్టీ నాయకులు ఎండి అరుణ్, పట్టణ ఓబిసి అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు వెన్నమల్ల వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామచంద్రు, బోడ రవినాయక్, తేజావత్ శంకర్‌నాయక్, వెంకటేశ్వరచారి, నరేష్, యుగంధర్‌రెడ్డి, వెంకన్న, ఉప్పలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో ఉత్తమ గుర్తింపు పొందిన బల్దియా ఉద్యోగులు

*వరంగల్ మున్సిపాలిటీ, జనవరి 26 ప్రభాతవార్త :*

గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉత్తమసేవలు అందించిన బల్దియాకు చెందిన అధికారులు, సిబ్బందికి హన్మకొండ, వరంగల్ జిల్లాకేంద్రా ల్లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందచేశారు. హన్మకొండ పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా చేతుల మీదుగా అడిషనల్ కమిషనర్ అనిసూర్ రశీద్, ఉప కమిషనర్ రవీందర్, ఈఈ రాజయ్య సంజయ్‌కుమార్, డి.ఈలు రవి కుమార్, సీఎంహెచ్ఓ రాజేష్ జిల్లా ఫైర్ ఆఫీసర్ శంకర్‌లింగం, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ వెంకన్న, ఇంజనీర్, కార్తిక్‌రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ రాజ్‌కుమార్‌కుల ప్రశంసాపత్రాలు ప్రధానం చేశారు. అదేవిధంగా వరంగల్ జీడబ్ల్యుఎంసీలో ఉపకమిషనర్ కృష్ణారెడ్డి, డిప్యూటీ సీటిప్లానర్ ప్రకాష్‌రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఐటీ మేనేజర్ రమేష్ టౌన్‌ప్లానింగ్ అధికారి అవినాష్, ఏఈలు సరిత, కృష్ణమూర్తి, చీఫ్ హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్‌లకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాఖేడ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు ప్రధానం చేశారు.

## దేశాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే**

*కలెక్టరేట్ (మట్టేవాడ), జనవరి 26 ప్రభాతవార్త :*

స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అశ్విని తానాజీ వాకాడే తెలిపారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించగా అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం పోలీసులు వారి సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే పోలీసుల గౌరవ వందనం స్వీకరించి మహాత్మా గాంధీ, బీఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశ చరిత్రలో జనవరి 26తేదీ అత్యంత ముఖ్యమైన రోజు అన్నారు. మహనీయుల పోరాట ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర భారతదేశంలో ప్రజలే పాలకులుగా రాజ్యాంగబద్దంగా గణతంత్ర రాజ్యంగా ఏర్పడ్డ రోజని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసుచంద్ర, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీకాంత్, ఎలక్షన్స్ సూప రింటె ండెంట్ విశ్వ నారాయణ, సంబంధిత వివిధ శాఖల అధి కారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా జెండావందనం

**-హన్మకొండలో రెప రెపలాడిన త్రివర్ణ పతాకం**

**ప్రభాతవార్త -హన్మకండ: (ప్రతినిధి, సుబేదారి,బాలసముద్రం)**

75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించి, వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝాతో కలిసి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, జీడబ్ల్యూఎంసి కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ఎం.ఏభారీ, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో.....**

75వ గణతంత్ర వేడుకలకు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వ



హించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం 1950లో ఈ రోజు నుంచి అమల్లోకి వచ్చింది. రోజు జాతి గర్వించదగిన రోజు. భారతదేశంలోని అన్ని కులాలు, వర్గాల





ప్రజలకు ఐక్యంగా ఉంచే మన రాజ్యాంగంలో విభిన్న విలువలకు కూడా ఇది గుర్తు చేస్తుంది. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, మామిండ్ల రాజయ్య, పోతుల శ్రీని వాస్, చీకటి శారద ఆనంద్, నెక్కొండ కల్పనా కిషన్, టిపిసిసి ఎస్సి డిపార్ట్‌మెంట్ ప్రధాన కార్యదర్శి ఎంపి ఆనంద్, నాయకులు బొజ్జ సమ్మయ్య యాదవ్, బిన్నీ లక్ష్మణ్, తౌటం రవీందర్, పులి రాజు, మాజీ కార్పొరేటర్లు నసీమ్, జహాన్, తాడిశెట్టి విద్యాసాగర్, విద్యా సాగర్, వీరగంటి రవీందర్, నలుబోల సతీష్, మైనార్టీ జిల్లా చైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళా, జిల్లా చైర్మన్ కూర వెంకట్, జిల్లా ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ బొమ్మతి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో...**

హనుమకొండలోని బాలసముద్రంలో గల భారతరాష్ట్ర సమితి జిల్లా పార్టీ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హనుమకొండ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి, కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు డివిజన్ల నాయకులు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి కార్యాలయంలో....**

బిజెపి హనుమకొండ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డి.విజయ రామరావు, జిల్లా నాయకులు గుజ్జ సత్యనారా యణరావు, కొలను సంతోష్‌రెడ్డి, దేశిని సదా నందంగౌడ్, కొండి జితేందర్‌రెడ్డి, పులి సర్రోత్తంరెడ్డి, కందగట్ల సత్యనారాయణ, డి.అమ ర్నాథ్, జువ్వాడి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

**రెడ్‌క్రాస్ ఆద్వర్యంలో....**

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హన్మకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ డా.పి.విజయచందర్‌రెడ్డి, పాలకవర్గం రెడ్ క్రాస్



ఆవరణంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. చైర్మన్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటి కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, పొట్లపల్లి శ్రీనివాసరావు, బిళ్ళా రమణారెడ్డి, డాక్టర్లు జె.కిషన్‌రావు, డా.మహమద్ తహ మసూద్ తదితరులు పాల్గొన్నారు.

**టీఎన్‌జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో....**

హన్మకొండ టీఎన్‌జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాదికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం నాయకులు, శ్యాంసుందర్, కత్తి రమేష్, భూక్య రాము తదితరులు పాల్గొన్నారు.

# బల్దియాలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**జెండా ఎగురవేసిన కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**

**ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు**

**క్రీడాంశాల్లో విజేతలకు బహుమతుల ప్రదానం**

*పోచమ్మ మైదాన్, జనవరి 26, ప్రభాతవార్త*

భారత 75వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం జిడబ్ల్యుఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ జాతీ, కుల, మత, వర్గ, ప్రాంతాలకు అతీతంగా గ్రామ,గ్రామాన జాతీయావత్తు మువ్వన్నెల జెండాను సగర్వంగా ఎగుర వేసే శుభదినం అని అన్నారు. భారత పౌరులు స్వేచ్ఛా, సమానత్వం పెంపొం దించుటకు ఎందరో మహనీయులు, స్వాతంత్ర్య ఉద్యమంలో త మ ప్రాణాలు త్యాగం చేసి స్వరాజ్యాన్ని సాధించారన్నారు. త్యాగాల పునాదులపై సాధించుకున్న స్వాతంత్ర్యానికి అసలైన సార్ధకత చేకూర్చేందుకు మహనీయుల ఆశయాలు, ఆశలు నేరవేర్చేందుకు బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో అభివృద్ధి, ఆనందపు వెలుగులు నింపేందుకు రాజ్యాంగాన్ని రూపొందించుకుని అమలు పర్చుకున్న శుభ దినమన్నారు. స్వాతంత్రనయ పోరాట వీరులకు, భారత రాజ్యాంగ రూపకర్తలకు జోహార్లు అర్పించారు. గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ వరుసగా నాలుగు సార్లు ఓడిఎఫ్++ లో చోటు దక్కడంతో వరంగల్ గ్రేటర్ కార్పొరేషన్ హ్యాట్రిక్‌ను దాటి ఘనత సాధించిన అతి కొద్ది నగరాల్లో చోటు దక్కిందన్నారు. అందుకు



సహకరించిన ప్రజాప్రతినిధులు, కార్పొరేటరలున, అధికారులు, ఉద్యోగులను అభినందించారు. స్వచ్ఛర్వేక్షన్‌లో 2023లో దేశ వ్యాప్తంగా 4416 పట్టణాలు పోటీ ఉండగా గ్రేటర్ వరంగల్ 101వ స్థానంలో నిలిచిందన్నారు. నగర అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి వర్యులకు, శాసన మండలి ఉప సభాపతికి, నగర మేయర్, జిల్లా కలెక్టర్లు, పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులకు, పోలీసు కమిషనర్, శాసన సభ్యులకు, డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లకు శుభాకాంక్షలు తెలిపారు. 85 మంది పిహెచ్ వర్కర్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇటీవల ఎన్నికల్లో ఉత్తమ సేవలు అందించిన ఉన్నతాధికారులు, సిబ్బందికి కమిషనర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన అధికారులు, సిబ్బందికి కమిషనర్ బహుమతి ప్రధానం చేశారు. క్రికెట్ పోటీలో విజేతగా శానిటేషన్ టీం, రన్నర్‌గా హార్టికల్చర్ జట్లకు కమిషనర్ ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపమేయర్ రిజ్వానా షమీం మసూద్, అదనపు కమిషనర్ అనిశుర్ రషీద్‌తో పాటు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో భవన నిర్మాణ కార్మికులు

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో భవన నిర్మాణ కార్మికులు గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం భవన నిర్మాణ కార్మికులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా భవన నిర్మాణ నాయకుడు ముత్యం అశోక్ పాల్గొని, మహనీయుల చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం త్రివర్ణ పతాకం ఎగరేసి గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల యాదగిరి, యదులాపురం మొగిలి, ఏదిలాపురం సంపత్ తదితర నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.




## ఉత్తమ ఉద్యోగి అవార్డు తీసుకున్న నడికూడ తహాశీల్దార్,ఎంపిడివోలు

*నడికూడ,ప్రభాతవార్త:*



హన్మకొండ జిల్లా నడికూడ మండల తహాశీల్దార్ నాగరాజు,ఎంపిడివో రాజేంద్రప్రసాద్‌లు హన్మకొండ కలెక్టరేట్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,వరంగల్ సీపి అంబర్ కిషోర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు తీసుకున్నారు..వీరితో పాటు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి,జిల్లా అధికారులు ఉన్నారు.ఈ సందర్భంగా తహాశీల్దార్,ఎంపిడివోలు సంతోషం వ్యక్తం చేశారు.

## నడికూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

*నడికూడ,ప్రభాతవార్త:*



నడికూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నాయకుల ఆద్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి.మండల అద్యక్షుడు బుర్ర దేవెందర్ గౌడ్ జాతీయ జెండా ఆవిష్కరించి మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి మలహాల్‌రావు,సీనియర్ నాయకులు పర్నెం మల్లారెడ్డి,మాలమహనాడు రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు,మండల నాయకులు ఏండిగ రాజేశ్వర్ రావు,చింతలపల్లి రవిందర్‌రావు,యూత్ నాయకులు అప్పం కుమార స్వామి, రావుల సురేష్,జీల కుమార్,దుప్పటి అయిలయ్య, యుగెందర్ మరియు గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

*ప్రభాతవార్త-బాలసముద్రం:*




తెలంగాణా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ.నర సింహారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా పెన్షనర్స్ ఆఫీస్‌లో డైరీ ఆవిష్కరణ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా అసోసియేషన్ వారు శానసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని శాలువాలతో సన్మానించారు.అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని,ఏ సమస్య వచ్చిన సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

జనగామ వార్త



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*జనగామ టౌన్, జనవరి 26 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని మినీస్టేడియం ధర్మకంచలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయపతాకాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఆవిష్కరించారు. అనంతరం 75వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రగతిపై సందేశాన్ని వివరించారు. గణతంత్ర వేడుకలకు హాజరైన ప్రతీ ఒక్కరికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. గణతంత్ర దినోత్సవం గొప్ప జాతీయ పండుగ అని, స్వాతంత్ర్య సమరయోధులను, త్యాగమూర్తులను, రాజ్యాంగ నిర్మాతలను ఈసందర్భంగా స్మరించుకుందామన్నారు. స్వాతంత్ర్య సాధనకు పోరాడిన త్యాగధనులందరికి ఈ సందర్భంగా జోహార్లు అర్పించారు. జిల్లాలో ప్రభుత్వ,అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేసేందుకు తమ పూర్తి సహకారం అందిస్తున్న ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం వివిధ శాఖలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ శివలింగయ్య, డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందచేశారు.



అదేవిధంగా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించిన విద్యార్థుల అందరికి పార్టిసిఫేషన్ సర్టిఫికెట్లను, ప్రనత్యేకంగా అంగన్‌వాడీ పిల్లలకు వాటర్‌బాటిళ్లను బహుకరణ చేశారు. మైత్రేయ కళాక్షేత్రం కూచిపూడి విద్యార్థులను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. వేడుకలకు హాజరైన స్వాతంత్ర సమరయోధులు లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామానికి చెందిన బహుదూర్ సింగ్‌ను శాలువాతో జిల్లా కలెక్టర్ శివలింగయ్య సత్కరించారు. అనంతరం పోలీస్, డీఎంఅండ్ హెచ్‌వో, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ, హార్టికల్చర్, ఐసీడీఎస్, పాడిపరిశ్రమాభివృద్ధి, చేనేత, సహకార సంస్థ, పౌరసరఫర శాఖ, వ్యవసాయ శాఖ, అటవీశాఖ, జిల్లా వెనుకబడిన తరగతులకు శాఖ, మత్స్య, విద్య, ప్రజాపాలన, జిల్లా పర్యాటక శాక, పశువైద్యం, పేదరిక నిర్మూలన శాఖ, మెప్మా, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌లను జిల్లా కలెక్టర్ శివలింగయ్యతోపాటు అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేశ్‌కుమార్ సందర్శించి తిలకించారు. అనంతరం దివ్యాంగులకు సధరన్ సర్టిఫికెట్లను సంబంధీకులకు అందచేశారు. ఈసందర్భంగా చేనేత, టెక్స్‌టైల్స్ శాఖ వారు జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్యను శాలువాతో సత్కరించారు. వేడుకలకు జడ్పీచైర్‌పర్సన్ భాగ్యలక్ష్మీ, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, అదనపు కలెక్టర్‌లు పర్మార్ పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్, డీసీపీ సీతారాం, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, ఆర్డీవోలు మురళీకృష్ణ, రామమూర్తి, జడ్పీసీఈవో అనిల్‌కుమార్, కలెక్టరేట్ ఏవో రవీందర్ డీఆర్‌డీవో మొగులప్ప, సీపీఓ ఇస్మాయిల్, జిల్లా పౌరసరఫరాల అధికారి రోజారాణి,డీఈఓ కె.రాము, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జనగామ బస్‌డిపోకు కేటాయించిన నూతన బస్సును అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేశ్‌కుమార్ డీసీపీ సీతారాంతో కలిసి జిల్లా కలెక్టర్ శివలింగయ్య ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డిపో మేనేజర్ జ్యోత్స్న, తదితరులు పాల్గొన్నారు.

**– ఆకట్టుకున్న నృత్య కళాప్రదర్శనలు..:**

గణతంత్ర వేడుకల సందర్భంగా కేజీబీవీ బచ్చన్నపేట, మైత్రేయ కూచిపూడి కళాక్షేత్రం జనగామ జడ్పీహెచ్‌ఎస్ బాలికలు, అంగన్‌వాడీ పిల్లలు, ప్రజాదారణ సోషల్ వెల్ఫేర్ సొసైటీ జఫర్‌గడ్ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని అలరించి ఆకట్టుకున్నాయి.

## గడ్డం సమ్మయ్యను సన్మానించిన ఎమ్మెల్యే

*దేవరుప్పుల, జనవరి 26 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామానికిచెందిన చిందుయక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు పద్మశ్రీ అవార్డు రావడంతో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డిలు వారి ఇంటికి వెళ్లి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. సమ్మయ్యకు పద్మశ్రీ అవార్డురావడం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. అంతరించిపోతున్న గ్రామీణ కళలను ప్రోత్సహించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రాబోవు తరాల వారికి గ్రామీణ కళలను తెలుపాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ కళలను ప్రోత్సహించడానికి పాలకుర్తి నియోజకవర్గంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి, అనిల్, ఉమేష్, మండల నాయకులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీచేసిన సర్పంచ్

*రఘునాథపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :*



గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం రఘునాథపల్లి గ్రామసర్పంచ్ పోకల శివకుమార్ చేతుల మీదుగా గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి డి.కవిత, ఉపసర్పంచ్ యాదరాములు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం

*తరిగొప్పుల, జనవరి 26 ప్రభాతవార్త :*

మండలపరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్వో కిష్టయ్య, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎస్ఐ నరేష్, ప్రధానోపాధ్యాయుడు వాంకర్ రామచందర్ జెండా ఆవిష్కరించారు. స్థానిక జెఎల్ స్కూల్‌లో ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన తెలంగాణ సమ్మక్క సారక్కజాతర సాంస్కృతిక కార్యక్రమం అలరించాయి. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.



## సీతారామచంద్రస్వామి దేవాలయంలో బహిరంగ వేలం

*పాలకుర్తి, జనవరి 26 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం రెండో భద్రాద్రిగా పేరుప్రఖ్యాతులు గాంచిన వల్మిడి సీతారామచంద్రస్వామి దేవాలయంలో జనవరి 31న బుధవారం ఉదయం 11గంటలకు కొబ్బరిముక్కలు పోగుచేసుకునే హక్కు, క్యాంటీన్ నడుపుకునే హక్కు కోసం సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు. పాల్గొనే వారు ఈనెల 30న సాయంత్రం 5గటలకు కార్యాలయంలో వేయి రూపాయలు చెల్లించి షెడ్యూల్ పొందాలని పేర్కొన్నారు.

## బీఆర్‌ఎస్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

*పాలకుర్తి, జనవరి 26 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాల యంలో మండలపార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా త్రివర్ధపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లా నాగిరెడ్డి, ఎంపీపీ, పుస్కూరి శ్రీనివాసరావు జిల్లా జడ్పీ ఫ్లోర్‌లీడర్ పాలకుర్తి జడ్పీటీసీ, వీరమనేని యాకాంతరావు గ్రామసర్పంచ్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు యండి.మదార్, ఎఫ్ఎస్‌సీ చైరనమన్ బొబ్బల అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీచైర్మన్ ముస్కురాంబాబు, మాచర్ల ఎల్లయ్య, పాము శ్రీనివాస్, కడుదుల కరుణాకర్‌రెడ్డి, అశోక్, నాగన్న, సారంగపాణి, యాకయ్య, పాపారావు, అబ్బుసాలి, మల్లేశ్, సంతోష్, గాదెపాక శ్రీను, మార్కండేయ, కొండయ్య, వెంకటేశ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

*బచ్చన్నపేట, జనవరి 26 ప్రభాతవార్త :*



మండల కేంద్రంతోపాటు అన్నిగ్రామాల్లో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ విశాలాక్షీ, ఎంపీడీవో రఘురామకృష్ణ, మండల వైద్యాధికారి సిద్ధార్థరెడ్డి, పీఏసీఎస్‌లో చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, ఏపీవో నాగేశ్వర్‌రావు, ఎస్ఐ సతీష్, ఏపీజీవీబీ సెంట్రలన బ్యాంక్ మేనేజర్లు గురుప్రీత్సింగ్, శివశంకర్, ఎస్సీహాస్టల్ వార్డెన్ రేగొండ నరేందర్, కాంగ్రెస్, బీఆర్‌ఎస్,బీజేపీ పార్టీల తరుపున బాలకిషన్, ఎల్లయ్య, రమేష్,మహాత్మాచారి, నరేందర్, చంద్రారెడ్డి, చంద్రమౌళి, వేముల బాలరాజు పాల్గొన్నారు.

**–ఉత్తమ అధికారులకు సన్మానం..:**

మండలం నుంచి ఉత్తమ సేవలు అందించి ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకున్నారు. తహసీల్దార్ విశాలాక్షీ, కట్కూరు గ్రామ ట్రాన్స్‌కో లైన్‌మెన్ వెంకట నర్సింహారెడ్డి కలెక్టర్ శివలింగయ్య చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. అదేవిధంగా రామచంద్రాపూర్‌లో సైన్యంలో విధులు నిర్వర్తిస్తూ చిక్కల్ల కరుణాకర్ గ్రామస్తులు, పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు. ఆముదాల హన్మంతారెడ్డి హరీష్‌రెడ్డి రూ.3వేలు బహుమతులకోసం అందించినట్లు హెచ్ఎం శ్యాం మోహన్‌రాజు తెలిపారు.

## పాఠశాలకు మైక్‌సెట్ అందచేసిన పురుషోత్తమ చారి

*దేవరుప్పుల, జనవరి 26 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలంలోని పెద్దమడూరు గ్రామంలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామానికి చెందిన రుద్రోజు పుల్లయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పెద్దమడూరు జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలకు మైక్‌సెట్ తోపాటు విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ఈకార్యక్రమంలో పుల్లయ్య చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ పురుషోత్తం చారి బ్రహ్మచారి పుల్లయ్య కుమారులు యాదగిరి చారి, నాగయ్యచారి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల కడలి నుంచి రచనలకు శ్రీకారం

- నిజ జీవిత అనుభవాలే కవిత్వానికి దారి
- కవిత్వం రాయడం ఆయనకే సొంతం
- తెలుగు బాషపై యాకుబ్‌రెడ్డికి పట్టు
- కవిగా మంచి గుర్తింపు
- ఆయన కవితలకు ప్రముఖుల ప్రశంసలు






**నర్సంపేట, జనవరి 26, ప్రభాతవార్త**

తన జీవితపు అనుభవాల సారం నుంచి సమాజంలోని అన్ని రకాల మనుషులను చూసి చదివిన అనుభవాలను రంగరించి అణిముత్యాల లాంటి పదాలతో కవిత్వం రాయడం ఆయనకే సొంతం. మారుమూల గ్రామంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగాడు. చిత్తు పేపర్లపై కవిత్వాన్ని రాసి కష్టాలను ధైర్యంగా ఎదర్కొన్నాడు. ఆయనే కేతిరెడ్డి యాకుబ్‌రెడ్డి. ఉపాధ్యాయుడిగా, కవిగా అందరికి ఆయన సుపరిచితులే ప్రస్తుతం ఆయన ఇటీవల రాసిన రెండవ కవిత సంపుటి రెండు ప్రేమల వాన ఆవిష్కరణకు సిద్దంగా ఉంది.

**మారుమూల గ్రామంలో పుట్టి..**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం బూర్గుమల్ల అనే మారుమూల గ్రామానికి చెందిన కేతిరెడ్డి రామక్క- నర్సింహరెడ్డి దంపతులకు ఐదుగురు సంతానంలో చిన్నవాడు. కేతిరెడ్డి యాకుబ్‌రెడ్డి ఆయన ప్రాథమిక విద్య ఐదవ తరగతి వరకు స్వగ్రామంలోనే పూర్తి చేశాడు. 6, 7వ తరగతులను స్థానికంగా ప్రభుత్వ పాఠశాల లేకపోవడం వల్ల కాలినడకన 5, 6 కిలో మీటర్లు నడిచి పర్వతగిరి ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి చదవారు. ఆయన 7వ తరగతిలో ఉన్నప్పుడు దురదృష్టవశాత్తు తల్లి కాలం చేయడంతో నర్సంపేటలోని వారి చిన్నమ్మ ఎర్ర అమృతమ్మ చదివించింది. అక్కడే ఉండి 8వ తరగతి నుండి ఇంటర్ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే తన విద్యాభ్యాసాన్ని కొనసాగించారు. కుటుంబ పరిస్థితుల దృష్ట్యా డిగ్రీ రెండో సంవత్సరంలో విజయలక్ష్మితో వివాహం జరిగింది. అయినప్పటికి ఎన్నో ఆటు పోట్ల మధ్య 1984లో డిగ్రీ పూర్తి చేశాడు.

**తెలుగు ఉపాధ్యాయుడిగా..**

ఆ వెంటనే ప్రైవేటు పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా చేరాడు. కొంత కాలం ప్రైవేటు ఉపాధ్యాయునిగా పనిచేసిన అనంతరం మంచిర్యాల సమీపంలోని సింగరేణి ప్రాంతమైన రామకృష్ణపూర్‌కు వలస వెళ్లారు. అక్కడే 12 ఏళ్ల చిన్న కిరాణం షాపు నడిపించడంతో పాటు పిల్లలకు ట్యూషన్ చెప్పారు. కొంత కాలం పత్రికా రిపోర్టర్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తించాడు. పలు సమస్యలు, ఆర్థికలేమి, ఎంతో సంఘర్షణ అనంతరం 1999లో తిరిగి మరళ నర్సంపేటకు చేరుకున్నాడు. 2003లో కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎంఏ తెలుగు, 2006లో సంస్కృతం పూర్తి చేశాడు. తిరిగి తాను నమ్ముకున్న బోధనను ప్రారంభించాడు. పడిలేచిన కెరటంలా మళ్లీ బోధనలో మంచి పేరు సంపాదించుకున్నారు.

**కవిగా పరిచయం..**

మొదటి నుండి పుస్తకపఠనం సాహితి వేత్తల పరిచయం, సమస్యల ప్రయాణి, సమాజ అధ్యాయనం తనలోని కవిని నిద్ర లేపింది. తన జీవితంలో ఎదుర్కొన్న అనుభవాలు కవితా వస్తువులుగా మార్చి ఎన్నో పత్రికలలో ఆయన కవితలు అచ్చు అయ్యాయి.

**ఓ మధ్యరకపు మానవా..**

నీ బాదలన్ని నాకు తెలియవా అంటూ మొదటి కవిత 1986లో తన కలం నుండి జాలువారింది. అలా ప్రారంభమైన తన కవిత పరంపర ఇప్పటికి కొనసాగుతుంది. నిక్కమైన మంచి నీలమొక్కటి చాలు అన్నట్లుగా కేతిరెడ్డి కలం నుండి జాలువారిన ప్రతి కవిత ఒక ఆణిముత్యంగా నిలిచింది. కేతిరెడ్డి యాకుబ్‌రెడ్డి ప్రాణ మిత్రులు చుక్కల సుదర్శన్ ఎంతో ప్రోత్సహించడంతో పాటు ఆయన మొదటి కవిత సంపుటి కొన్ని కళలు, కొన్ని కన్నీళ్లు, ఒక సునామిని 2012లో ప్రచురించి సాహిత్య లోకానికి పరిచయం చేశాడు. 2012 మే నెలలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి నందిని సిదారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**ఇప్పుడు రెండు ప్రేమల వానగా.. ఒక పుష్కరణ కాలానికి..**

ఆయన రెండో కవిత సంపుటి రెండు ప్రేమల వాన ఆవిష్కరణకు సిద్ధమైంది. ఇటీవల కాలంలో చోటుచేసుకున్న ఎన్నో సామాజిక సమస్యలతో పాట ఆదునిక సమాజంలోని యాంత్రికత ప్రధాన వస్తువులుగా రెండు ప్రేమల వానలు మనం చూడవచ్చు. దశాబ్దాల జీవన అనుభవాలకు నిరంతర సాహిత్య పఠనాన్ని జోడించి ఎంతో సాధన చేస్తే గాని ఇంత చక్కని కవిత్వం సాధ్యం కాదు అని ఈ కవిత సంపుటికి ముందు మాట రాసిన ప్రముఖ కవి దర్భాశయనం శ్రీనివాసచారి అన్నారు. ఈ సంపుటిలో తన ప్రయాణాన్ని కాక అనేక ప్రయాణాల తీరు తెన్నుల్ని ఒడిదుడుకులను ప్రస్థావించారు కేతిరెడ్డి యాకుబ్‌రెడ్డి. ఆయన మునుముందు మరెన్నో అద్భుతమైన కవితలను అందించాలని పలువురు సాహితి వేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**ఈనెల 25న రెండు ప్రేమల వాన ఆవిష్కరణ..**

ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి యాకుబ్, దర్భాశయనం శ్రీనివాసచార్య, శ్రీరంగస్వామి, శీలాలోలిత, కాసుల రవికుమార్, బండారి రిజీకుమార్, తండ హరీష్‌గౌడ్ అతిథుల చేతుల మీదుగా రెండవ కవిత సంపుటి రెండు ప్రేమల వాణ ఆవిష్కరణ కానుంది.

**అనేక సామాజిక అంశాలు. ప్రజాసమ్యలపై కవితలు..**

**కేతిరెడ్డి యాకుబ్‌రెడ్డి, కవి నర్సంపేట.**

సామాజిక అసమానతలు ఒకవైపు అతలాకుతలం చేస్తుంటే కుటుంబ సంబంధాలు కేవలం ఆర్థిక సంబంధాలుగా మిగిలిపోవడం విచారకరం. శాస్త్రీయంగా ఎంతో ఎత్తున ఎదిగిన మనిషికి మనిషికి మధ్య పెరిగిన అపారమైన దూరం కలిచివేస్తోంది. మానవత్వం అడుగంటి పోయిన ప్రస్తుత పరిస్థితుల్లో మనిషి ఒంటరి వాడుగా మిగిలిపోవడం ఆ ఒంటి తనం మధ్య దుక్కిఃతుడవడం కలిచివేస్తున్న అంశం... ఈ అంశాలే నా కవిత్వంలో ప్రధాన వస్తువులుగా ఉన్నాయి.




## తండ్రి జ్ఞాపకార్థం తనయుడు దాతృత్వం

-ఉప్పరపల్లి హైస్కూల్ విద్యార్థులకు ఇరవై వేలు వితరణ చేసిన మహ్మద్ హఫీజ్



**చెన్నారావుపేట, జనవరి 26, ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడోత్సవాలకు బహుమతుల నిమిత్తం గ్రామానికి చెందిన మహమ్మద్ హఫీజ్ తన తండ్రి మహమ్మద్ అంకూస్‌అలీ మాజీ వీఆర్‌వో జ్ఞాపకార్థం 20వేల రూపాయలు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో హెచ్ఎంటి జయ అధ్యక్షతన జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గ్రామ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, ఎంపిటిసి విజయేందర్‌రెడ్డి, పాఠశాల విద్య కమిటీ మాజీ చైర్మన్ కాసాని రవి, అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ బాషుమియా పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హెచ్ఎం జయ మాట్లాడుతూ కన్నతండ్రి జ్ఞాపకార్థం తాను చదివిన పాఠశాల విద్యార్థులకు సేవా దృక్పథంతో 20వేల రూపాయలు వితరణ చేసినట్లు హఫీజ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్‌కుమార్, మత, సుందర్, మురళి, పీఈటీ రవీందర్, మోహన్‌రావు, కృష్ణ, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర్య వేడుకలు

-క్యాంప్ కార్యాలయంలో జెండా ఎగురవేసిన దొంతి







**నర్సంపేట, జనవరి 26, ప్రభాతవార్త**

75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా మువ్వెన్నెల జెండాను ఎగురవేశారు.ఇందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు, డీసీసీ సభ్యులు పెండెం రామానంద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్,పెండెం లక్ష్మి, ఎలకంటి విజయ్, ములకల వినోదసాంబయ్య, ఓర్సు అంజలి, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మహిళా నాయకులు చిలువేరు రజినీ భారతీ, పద్మభాయ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో కృష్ణవేణి నగర పంచాయతీలో కమీషనర్ వెంకటస్వామి, డివిజన్ పోలీస్ కార్యాలయంలో ఏసీపీ తిరుమల్, పోలీస్ స్టేషన్‌లో సిఐ రవికుమార్‌తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాలలో జెండా ఆవిష్కరణలు చేశారు.

**దుగ్గొండిలో..**

మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రూరల్ పుల్యాల కిషన్ ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో కృష్ణప్రసాద్, స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, ప్రశాంతి మహిళా సమాఖ్య భవనంలో ఏపిఎం రాజ్‌కుమార్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో దయాకర్, ఎస్‌బిఐ బ్యాంకులో మేనేజర్ పవన్‌కుమార్, దుగ్గొండి హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు ఎలగొండ రామ స్వామి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కిరణ్‌రాజ్, దుగ్గొండి సొసైటిలో బట్టు పైడయ్య పశువైద్య కార్యాలయంలో డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ బాలాజీ, గిర్నిబావి మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్, తిమ్మంపేట ప్రభుత్వ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు పెంచాల రామస్వామి, తిమ్మంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మోడెం విద్యాసాగర్, మండల కేంద్రం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తోకల మంజుల నర్సింహరెడ్డి, వెంకటాపురంలో సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు, మల్లంపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ చుక్క రమేష్, కస్తూర్బా పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ మంజుల, తిమ్మంపేట హైస్కూల్‌లో పారిశుద్య కార్మికులను, గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రధానోపాధ్యాయుడు సన్మానం చేశారు. కాగా మండల కేంద్రంలో విద్యార్థులు వినూత్న రీతిలో విద్యార్థులతో భోనాలతో నృత్యాలు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు జెండావిష్కరించారు.

**నల్లబెల్లిలో..**

గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా జరిగాయి. త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజేష్ ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో విజయ్‌కుమార్, రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి ఆర్ పరమేష్, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నైనాల నగేష్, మదర్ తెరిస్సా మహిళా సమాఖ్య భవన ప్రాంగణంలో ఏపిఎం సునిత, స్థానిక ప్రెస్‌క్లబ్ ఆవరణంలో ప్రెస్‌క్లబ్ కార్యదర్శి నల్ల రమేష్‌గౌడ్, గ్రంధాయల ఆవరణంలో ఇంచార్జి లైబ్రేరియన్ లక్ష్మినారాయణ త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించారు. వీరితో పాటు ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు కార్యదర్శి వివిధ సంఘాలు, యువజన సంఘాలు వివిధ పార్టీల కార్యాలయాల్లో ఆయా పార్టీల అధ్యక్షులు త్రివర్ణ పథకాన్ని ఎగురవేసి మిఠాయిలు పంపిణి చేశారు. వీటితో పాటు ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది.ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల అధికారులు ఆయా సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పట్టణంలో సీఐటియు భారీ ర్యాలీ

భూపాలపల్లిరూరల్, జనవరి26, ప్రభాతవార్త

మోడీ సర్కార్ కార్పోరేట్ మతతత్వ విధానాన్ని నిరసిస్తూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజా సంఘాల ఆద్వర్యంలో కారల్‌మార్క్స్‌కాలనీ నుండి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించగా సీఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, డివైఎఫ్ఐ, కేవిపిఎస్, ఎస్ఎఫ్ఐ, ప్రజాతంత్ర మహిళా సమాఖ్య సంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బందు సాయిలు, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన గ్రామీణ బంద్‌ను అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుదారి రమేష్, రవికుమార్, గట్టు శంకర్, బిక్షపతి, పోలం చిన్న రాజేందర్, రాదారావు మల్లయ్య, గూడెల్లి శ్రీకాంత్, శ్రీధర్, లక్ష్మి, సుజాత, ఆతుకూరి శ్రీకాంత్, స్వర్ణలత, కవిత, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## మృత కుటుంబానికి ఆర్థిక సహాయం

భూపాలపల్లి, జనవరి26, ప్రభాతవార్త



సీనియర్ జర్నలిస్టు, పద్మశాలీ సంఘం కృష్ణకాలనీ ప్రాథమిక సభ్యుడు కీర్తిశేషులు రాచర్ల ప్రభాకర్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందగా శుక్రవారం పరపతి సంఘం ఆద్వర్యంలో రూ. 30 ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంను అందజేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు భాగవతం బిక్షపతి, కోశాధికారి కుసుమ కృష్ణమోహన్, నాయకులు భీమనాదుని సత్యనారాయణ, పాసికంటి శ్రీనివాస్, అంకం నర్సయ్య, క్యాతం సతీష్, కుసుమ సుధాకర్, వంగర శ్రీనివాస్, కళ్యాణం రమేష్, రాచర్ల చంద్రమౌళి, కందకట్ల రాజు, సామల శ్రీనివాస్, కుసుమ రాజయ్య పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్య్ర దినోత్సవ వేడుకలు

భూపాలపల్లి, జనవరి26, ప్రభాతవార్త



గణతంత్య్ర దినోత్సవాలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు, బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఆర్డీవో కార్యాలయంలో రమాదేవి, జిల్లా కేంద్రంలోని పలు శాఖల భవనాల వద్ద ఆయా ఉన్నతాధికారులు జాతీయ పతాకంను ఆవిష్కరించారు. సింగరేణి గనులు, కార్మిక సంఘాల వద్ద కార్మిక నాయకులు, కుల సంఘాల వద్ద, ఇతర యూనియన్‌ల వద్ద జాతీయ పతాకంను ఎగురవేశారు.

## ఇంటలిజెన్స్ కానిస్టేబుల్ రాజుకు ఉత్తమ అవార్డు

రేగొండ, జనవరి 26, ప్రభాతవార్త

రేగొండ, గోరుకొత్తపల్లి మండలాల్లో ఇంటలిజెన్స్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న అడప రాజుకు ఉత్తమ అవార్డు దక్కింది. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా కానిస్టేబుల్ రాజుకు ఉత్తమ అవార్డు అందించారు. 2005బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ అడప రాజు ఇంటలిజెన్స్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను ప్రశంసపత్రం అందుకున్నాడు. ప్రశంస పత్రం అందుకున్న రాజు ఎంతో సంతోషంగా ఉందని, ఇంటలిజెన్సీ విభాగంలో మరింత సేవలు అందిస్తానని అన్నారు. అవార్డు అందించిన జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్, భూపాల్లి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

రేగొండ, జనవరి 26, ప్రభాతవార్త



మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ సత్యనారాయణ స్వామి, గోరుకొత్తపల్లి తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ రవి కుమార్, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో ఎస్సై ఎన్.రవి కుమార్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి పున్నం లక్ష్మీ-రవి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారిణీ డాక్టర్ హిమా బిందు, పశు వైద్యశాలలో వైద్యాధికారిణి మైథిలి, గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు. స్వీట్లు పంపిణీ చేసి, దేశభక్తి గీతాలను ఆలపించారు. మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, బీజేపి కార్యాయలంలో మండల అధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి, టిఆర్ఎస్ కార్యాయలంలో పార్టీ మండల అధ్యక్షులు అంకం రాజేందర్‌లు గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. రేగొండ, గోరుకొత్తపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, గ్రామ పంచాయతీల్లో, అంగన్‌వాడీ కేంద్రాలలో మూడు రంగుల జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలో యువజన సంఘాలు, ట్రాక్టర్ అసోసియేషన్ సంఘాలు, డ్రైవర్ అసోసియేషన్ సంఘాలు, తాపీ మేస్త్రీ యూనియన్ సంఘ నాయకులు గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి మువ్వన్నెల జెండాకు వందనం సమర్పించారు. మండలకేంద్రంలోని వాణి విద్యానికేతన్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు తమ ప్రతిభను చాటుకునేందుకు పిరమిడ్‌ను నృత్యరూపంలో ప్రదర్శించారు. అనంతరం ఆటలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరువు రజిని కుమార్, విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ సురేందర్, మండల వ్యవసాయాధికారి వాసుదేవరెడ్డి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్, బిజేపి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, యువజన సంఘాల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

గణపురం, జనవరి 26, ప్రభాతవార్త



గణపురం మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, వర్తక, వాణిజ్య, కార్మిక సంఘాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మురళీధర్ రావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మచ్చ సాంభమూర్తి, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ లెక్కల అరుంధతి, ఆర్డీఓ కార్యాలయంలో డిటిఓ సాందాని, కేటీపీపీలో సిఈ సిద్దయ్య, కాకతీయ లాంగ్‌వాల్ ప్రాజెక్టులో ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటరమణా రావు, పశువైద్య ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రీకాంత్, పవన్, ప్రాథమిర ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారిణీ అనూష, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నారగానికి దేవేందర్ గౌడ్, మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ సుమన్, చెల్పూర్ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన రావు, పిఏసిఎస్ కార్యాలయంలో ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో అంగన్‌వాడీ సెంటర్‌ల, కార్మిక సంఘాలు, పార్టీ కార్యాలయాలలో జాతీయ జెండా ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

## త్రివర్ణ పతాక రూపంలో కోటగుళ్ల గణపేశ్వరుడు

గణపురం, జనవరి 26, ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలకేంద్రంలోని ప్రసిద్దిగాంచిన కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్వామివారిని త్రివర్ణ పతాక రూపంలో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. శుక్రవారం ప్రత్యేక రుద్రాభిషేకం అనంతరం సుమారు రెండు గంటలపాటు స్వామి వారిని పరిరక్షణ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అలంకరించగా పెద్ద ఎత్తున ఆలయానికి వచ్చిన భక్తులు త్రివర్ణ పతాక రూపంలో ఉన్న గణపేశ్వరున్ని దర్శించుకున్నారు.

## పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

రేగొండ, జనవరి 26, ప్రభాతవార్త

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాలకు చెందిన పట్టభద్రులు తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వీరాభిమాని, యువజన కాంగ్రెస్ నాయకుడు దాట్ల రాజు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలో జరిగే గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడం కోసం, ఇంతకుముందు ఓటు హక్కు ఉన్నవారు కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునేవారు, తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అన్నారు. యువత కోసం పని చేసేవారు ప్రశ్నించే గొంతును, గెలిపించుకోవాలనుకునేవారు, తమ ఓటును నమోదు చేసుకొని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## కోటగుళ్లలో తహశీల్దార్ ఎంపిడిఓ పూజలు

గణపురం, జనవరి 26, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శుక్రవారం గణపురం తహశీల్దార్ మురళీధర్ రావు, ఎంపిడిఓ డాక్టర్ లెక్కల అరుంధతిలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు నరేష్ వారిని సాధరంగా ఆహ్వానించి అర్చన, అభిషేకం నిర్వహించిన అనంతరం ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వీరివెంట రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ దేవేందర్, సిబ్బంది తిరుపతి గౌడ్, తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

రేగొండ, జనవరి 26, ప్రభాతవార్త



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలను బిఆర్ఎస్ నేతలు పరామర్శించారు. మండలంలోని జూబిల్‌నగర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కావటి యాదగిరి తల్లి బుచ్చమ్మ అనారోగ్యంతో మరణించింది. మండలంలోని చిన్నకోడేపాక గ్రామ ఎంపిటీసీ జూపాక రమేష్ తల్లి రాజమ్మ అనారోగ్యంతో ఉండగా వారి కుటుంబాలను టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మోడెం ఉమేష్ గౌడ్ పరామర్శించి ఓదార్చారు. వారివెంట ఎంపిటీసీలు కేశిరెడ్డి ప్రతాపరెడ్డి, ఐలి శ్రీధర్ గౌడ్, మైస సుమలత-భిక్షపతి, మాజీ ఎంపిటీసీ లంకల రాఘవరెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు మాదగాని శంకర్ గౌడ్, నాయకులు వెన్నంపల్లి తిరుపతి తదితరులు ఉన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు



**మరిపెడ,జనవరి26,ప్రభాతవార్త**



75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న అధికారులు ఉత్తమ ప్రశంస పత్రాలు అందుకున్నారు. మరిపెడ తహశీల్దారు దొడ్డారపు సైదులు, పోలీస్‌స్టేషన్‌లో రెండవ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎం.డి మౌలాన, మిషన్‌భగీరధ డిప్యూటి ఈఈ స్వామిదాస్, పంచాయతీరాజ్‌శాఖలో ఎంపిఓ పూర్ణచందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎ.రాజు, మున్సిపల్ వార్డు ఆఫిసర్ యాకుబ్‌పాషా, మున్సిపల్ ఎలక్ట్రిషియన్ బిక్షం, అగ్రికల్చర్ ఏఈఓ శికకుమార్‌లు శుక్రవారం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్‌ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

## ఆశాభవన్‌లో అనాధలకు పండ్ల పంపిణీ



**మహబూబాబాద్,జనవరి26,ప్రభాతవార్త**

భారతదేశ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ సైనికుల సంయుక్త బృందం ఆధ్వర్యంలో జిల్లాలోని ఆశాభవన్‌లో భారత సైనికుడు తోట నగేష్ ఆధ్వర్యంలో శుక్రవారం పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ నలుమూలల సరిహద్దు ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న తోటి సైనికులు సెలవు రోజులల్లో వచ్చిన సమయంలో అనాధ ఆశ్రమాలను సందర్శించి ప్రతి ఒక్క సైనికుడు ఇలాంటి సహాయ సహకారాలు అందించి తమవంతు పిల్లలకు మనోధైర్యాన్ని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడహక్కుల పోరాటసమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్, ఆశ్రమ నిర్వహకుడు విజయ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కెవిపిఎస్ ఆధ్వర్యంలో..**

భారతదేశ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో మందుల మహేందర్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మొదటి పేజి నుండి చివరి పేజి వరకు రాజ్యాంగాన్ని రచించి ఇచ్చారని అతనితో ఉన్న కమిటీ సభ్యులు మద్యలోనే వివిధ కారణాలతో రచనకు దూరమయ్యారన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అలువాల ఆనంద్, చేపూరి గణేష్, రమేష్, నాగరాజు, మోహన్, నరేష్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా కోర్టులో గణతంత్ర వేడుకలు

**మహబూబాబాద్,జనవరి26,ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా కోర్టులో గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖరప్రసాద్ మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి మీద పుట్టిన ప్రతి వారు కూడా దేశం మనకేమిచ్చిందని ప్రశ్నిస్తూనే ఉంటారని రాజ్యాంగంలో ప్రాథమికంగా రకరకాల హక్కులను కల్పించారన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా నిర్వర్తించినప్పుడే అట్టి హక్కులను కాపాడుతామనేది ప్రగాఢ నమ్మకం అన్నారు. ఈ సమాజానికి న్యాయ వ్యవస్థ ద్వారా రాజ్యాంగానికి కలించినటువంటి హక్కులు వాటిన్నింటిని కూడా నిర్వర్తించడానికి ప్రజలకు అందేటట్లు చేసేందుకు మనకు ఆ అదృష్టం కలిగినందుకు మనం గర్వపడాలన్నారు. సమాజానికి సేవ చేయాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని గుర్తుపెట్టుకోవాలన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించి క్రీడా పోటీల్లో విజయం సాదించిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్‌జడ్జి మౌనిక, బార్ అసోసియేషన్ ప్రసిడెంట్, ప్రభుత్వ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మరిపెడ,జనవరి26,ప్రభాతవార్త**

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం మరిపెడ మున్సిపాల్టి కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో గుగులోతు అరుణరాంబాబు, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు సైదులు, వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో సొసైటి చైర్మన్ చాపల యదగిరిరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఎస్.కె తాహెర్‌బాబా, సిఐ కార్యాలయంలో సిఐ రాజు, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ శిరీష, వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్, పిహెచ్‌సిలో డాక్టర్ కూచన మానసలు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ వేడుకలను తిలకించేందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో ఎగిరిన మువ్వన్నెల జెండా

**మరిపెడ,జనవరి26,ప్రభాతవార్త**

మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దిన్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర వేడులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి జెండా ఎగురవేశారు. అనంతరం రాజ్యంగా రూపకర్త బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మగాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, జిల్లా సెక్రటరి పెద్దబోయిన ఐలమల్లు, మైనార్టీ నాయకులు షేక్ అప్సుర్, మండల నాయకులు బోర రంగయ్య, దస్రునాయక్, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు అజీజ్, ఎస్సిసెల్ అధ్యక్షుడు రవికాంత్, బిసిసెల్ అధ్యక్షుడు మల్లికంటి రాజు, మండల ఎస్టిసెల్ అధ్యక్షుడు అజ్మీర శ్రీను, నియోజకవర్గ వ్యవహారాల ఇంచార్జ్ సాయి, జిల్లా నాయకులు షేక్ అప్జల్, మండల నాయకులు కుడితి లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, కుడితి నరేష్‌రెడ్డి, ప్రమోద్, సురేష్, సాజిద్, రాకేష్, యాకయ్య,వెంకన్న, నరేష్, రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మరిపెడ,జనవరి26,ప్రభాతవార్త**



మున్సిపాలిటి కేంద్రంలో శుక్రవారం వాసవిక్లబ్ భవన్‌లో వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిక్లబ్ అధ్యక్షుడు గర్రెపల్లి వెంకన్న జెండాను ఎగురవేశారు. అనంతరం మోడల్‌స్కూల్లో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ.5వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి ఉల్లి విజయకుమార్, ట్రెజరరీ వంగవీటి కిరణ్, వనితక్లబ్ అధ్యక్షుడు గర్రెపల్లి మంజులాదేవి, సెక్రటరి ఉల్లి సునిత, ట్రెజరరి వంగవీటి జ్యోతి, వాసవిక్లబ్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల నాగేశ్వర్‌రావు, రిజియన్ చైర్మన్ వంగవీటి భద్రయ్య, ఉప్పల రాంబాబు, నగేష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రామారావు, మధు, సురేష్, శ్రీనివాస్, భరత్, నాగయ్య, వెంకటేశ్వర్లు, జానకిరాములు, వెంపటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






## ఆలయ నిర్మాణం కోసం ఆర్థిక సహకారం



**మరిపెడ,జనవరి26,ప్రభాతవార్త**

మండలంలోని ఎల్లంపేట గ్రామంలో మత్స్య సహకారసంఘం వారి ఆధ్వర్యంలో పెద్దమ్మగుడి ఆలయ నిర్మాణం జరుగుతుంది. శుక్రవారం గుడి నిర్మాణాన్ని సందర్శించడానికి వచ్చిన హాకా చైర్మన్ మచ్చ శ్రీనివాస్‌రావును ఎల్లంపేట మచ్చ పారిశ్రామిక సంఘం సభ్యులు ఘనంగా స్వాగతించారునీ ఈ సందర్భంగా ఆలయ వారితో పాటు ఆలయ నిర్మాణానికి సహకరించిన సర్పంచ్ తాళ్లపెల్లి శ్రీనివాస్, ఎంపిటిసి రఘురాం, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ గండి మహేష్‌లను సన్మానించారు. హాకా చైర్మన్ మచ్చ శ్రీనివాస్ ఒక లక్ష 116 రూపాయలను గుడి నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఆలయం ప్రజల్లో భక్తిభావం పెంచే విధంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు పరిశుద్దులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాలయ గుడి కమిటి చైర్మన్ గండి వెంకటేశ్వర్లు, మాజీ గ్రామ ఉపాధ్యక్షుడు రాగం రమేష్, గండి పరమేష్, మత్స్య సహకార సంఘం గ్రామ అధ్యక్షుడు బత్తిం లక్ష్మణ్, పాపయ్య, వీరన్న, అశోక్, ఆంజనేయులు, శ్రీనివాస్, బత్యం, సైదులు, లింగన్న, రమేష్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మువ్వన్నెల జెండాను ఎగిరేసిన తహశీల్దార్



**మహబూబాబాద్,జనవరి26,ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు భగవాన్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా ఈ రోజు మనం గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను కొనసాగించాలన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దారు నాగరాజు, ఆర్.ఐ లు కృష్ణప్రసాద్, బషీర్, సినియర్, జూనియర్ అసిస్టెంట్‌లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి26,ప్రభాతవార్త**



చ ద ం వు క ం నే బాలికలు సమాజానికి వెలుగునిచ్చే దివ్వెల వుతారని దళిత హిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపెల్లి సుగుణ అన్నారు. శుక్రవారం ని డిహెచ్‌పి ఆధ్వర్యంలో చదువుకునే పేద విద్యార్థినిలకు కొత్త దుస్తులు పంపిణీ చేశారు. బాలికలు ఆత్మవిశ్వాసంతో గొప్పగా ఎదగాలంటే పట్టుదలతో చదువుకోవాలన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు బాల్యవివాహాలు అరికట్టాలన్నారు. ప్రభుత్వాలు యువతకు చదువు, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక పథకాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పి అధ్యక్షురాలు ఇరుకుల్ల లక్ష్మి, అంగన్వాడి టీచర్ నెమ్మది భారతమ్మ, సీనియర్ జర్నలిస్టు సాయికుమార్, పూజిత, రమ్మ, విష్ణుప్రియ, సాయిలమ్మ, రాజమ్మ, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం



<u>*నెల్లికుదురు, జనవరి 26, ప్రభాతవార్త*</u>

మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిద గ్రామాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కోడిచింతల రాజు జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ.... దేశ స్వాతంత్ర్య కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను, త్యాగమూర్తులను స్మరిస్తూ, వారి త్యాగాలను గుర్తుకు తెచ్చుకుంటూ, భారతీయుల గుండెల్లో నిండిన దేశభక్తిని చాటుతూ చేసుకునే జాతీయ పండుగే గణతంత్ర దినోత్సవం అన్నారు. కాగ స్దానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శేషాద్రీ, పోలీస్‌స్టేషన్లో ఎస్సై క్రాంతికుమార్, నెల్లికుదురు పిఏసిఎస్‌లో చైర్మెన్ కాసం లక్ష్మారెడ్డి, నెల్లికుదురు గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ యాదగిరిరెడ్డిలతోపాటు మండలంలోని అయా గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌లు, ప్రభుత్వ కార్యాలయాల్లో అయా పాఠశాలల ఎచ్ఎంలు, పార్టీ కార్యాలయాల్లో పార్టీల అదిపతులు జెండాలను ఆవిష్కరించారు. అయా కార్యక్రమాల్లో నెల్లికుదురు ఎంపిటీసి వాణిశ్రీనివాస్, నెల్లికుదురు ఉప సర్పంచ్ గుండ్లపెల్లి యాకయ్య, కోప్షన్ సభ్యులు ఎండి రహిమాన్‌లతోపాటు మండల స్ధాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తి** : మండల కేంద్రంతోపాటు మండలంలోని గ్రామాల్లో 75వ గణతంత్ర దినోవ్స వనంను ఘనంగా నిర్వహించారు. మండలంలోని చిన్ననాగారం గ్రామంలో నిర్వహించిన గణతంత్ర్య వేడుకలకు గాయిత్రీ గ్రూఫ్ ఆఫ్ అధినేత వద్దిరాజు కిషన్ పాల్గొన్నారు. గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ బాగ్యం, జిల్లా పరిషత్ పాఠశాలలో ఎచ్ఎం రూపారాణి జాతీయ పతాకంను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో వివిద గ్రామాల ప్రజాప్రతినిధులు, దార్ల రామ్మూర్తి, గాయపు జయపాల్‌రెడ్డి, చీకటి ప్రవీణ్, మామిడి శోబన్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు వార్త

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్రవేడుకలు

<u>*దేవరుప్పుల, జనవరి 26 ప్రభాతవార్త :*</u>



75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేవరుప్పుల మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా ఎంపిడిఓ శేషాద్రీ

<u>*నెల్లికుదురు, జనవరి 26, ప్రభాతవార్త*</u>



నెల్లికుదురు ఎంపిడిఓగా విదులు నిర్వహిస్తున్న ఎంపిడిఓ శేషాద్రీ ఉత్తమ ఎంపిడిఓ ఎంపిక కావడంతో గణతంత్ర దినోత్సవంను పురష్కరించుకుని జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ చేతులు మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజాప్రతి నిధులు, అధికారులు పలువురు ఎంపిడిఓకు శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయనాయకుల వేషధారణలతో అబ్బుర పరిచిన గణతంత్ర వేడుకలు

<u>*గార్ల, జనవరి26 ప్రభాతవార్త:*</u>

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రవేటు పాఠశాలలు విశ్వశాంతి విద్యాలయం, నిర్మలాహైస్కూల్, సమతా హైస్కూల్ పాఠశాలలో సంబందిత ప్రిన్సిపాల్‌లు త్రివర్ణపతాకాలను ఎగురవేసి వందనం సమర్పించి స్వీట్లు పంచిపెట్టారు. 75వసంతాల గణతంత్ర ధినోత్సవం సందర్బంగా స్ధానిక విశ్వశాంతి విద్యాలయంలో కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి, ముఖ్య అతిధులుగా పాల్గొనగా విద్యార్థులు జాతీయనాయకులు, నాయకురాల వేషధారణలతో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రిన్సిపాల్ పి. రమేష్ జాతీయజెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. అనంతరం గణతంత్రవేడుకల ర్యాలీని కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సంజీవరెడ్డి జాతీయజెండాను ఊపి ప్రారంభించారు. ప్రధానపురవీధుల గుండా జాతీయనాయకులు గాంధిజీ, నెహ్రు, అంబేద్కర్, ఝాన్సిలక్ష్మీబాయి, అల్లూరిసీతారామరాజు, భారతమాత, రాణిరుద్రమదేవి, ఇంధిరాగాంధి, భారతమాత, తెలంగాణతల్లి, దేశానికి వెన్నుముఖ రైతులు, దేశాన్ని ప్రాణాలు లెక్కచేయక దేశబార్డర్‌లో నిత్యం కంటికి రెప్పలా కాపాడే సైనికులు, చంద్రయాన్-3 వేషదారణలో ఎల్‌కెజికి చెందిన చిన్నారి తాళ్ళపల్లి సువిక్ష, స్వామివివేకానందా, భగత్‌సింగ్, తదితర వేషధారణలో 40మంది బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొని జాతీయజెండాను చేతభూని భారత్‌మాతాకి జై, తదితర నినాదాలు చేస్తు ప్రదర్శన ర్యాలిగా నిర్వహించి స్వాతంత్ర్య, గణతంత్ర ధినోత్సవ ఘట్టాలను గుర్తుచేస్తు అందరిని అబ్బుర పరిచినారు. అనంతరం పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు మునీర్, శ్రీనివాస్, ఉపేందర్, విజయరాజు, రవికృష్ణ, భాస్కర్, శారధ, రహమతున్నిసా, సంధ్య, షహనాజ్, రేణుక, సమీన, లలిత, రాజేందర్, కార్తికేయ, మణి, హారిక, రమీల, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రొత్సాహక బహుమతులు

<u>*గార్ల, జనవరి26 ప్రభాతవార్త:*</u>

గత సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో ప్రతిభకనబరిచి అత్యుత్తమ మార్కులు సంపాధించిన గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలోని విద్యార్థులకు గ్రామానికి చెందిన చిరువ్యాపారి చిలక శ్రీనివాస్ గణతంత్ర ధినోత్సవ వేడుకలను పురష్కరించుకొని విద్యార్థులకు అందజేశారు. 75వ గణతంత్ర ధినోత్సవం సందర్బంగా పాఠశాలలో ప్రదానోపాద్యాయులు మోకాళ్ళ రాంచంద్రు తొలుత ఉపాద్యాయులు, గ్రాపెద్దలు, విద్యార్థులతో కలిసి జాతీయజెండాను ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా ప్రదానోపాద్యాయులు మోకాళ్ళ రాంచంద్రు అద్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గత సంవత్సరం పదిలో అత్యుత్తమ మార్కులు సంపాదించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు ప్రోత్సహక బహుమతులుగా రూ. 2016, రూ. 1016, రూ. 516, లు పరీక్షల్లో పాసైన ప్రతి విద్యార్థికి రూ. 216, లు దాత చిలక శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేసి విద్యార్థులను ప్రోత్సహించారు. అంతే కాకుండా ప్రతితరగతిలో పాఠశాలకు ఎక్కువ శాతం హజరు కనబరిచిన విద్యార్థులకు తన సొంతఖర్చులతో గణితం జామెట్రి బాక్సులు, పాఠశాలలో నిర్వహించిన క్రీఢాఆటల పోటీలలో గెలపొందిన వారికి బహుమతులు కూడ అందజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు. విద్యార్థులను విద్యలో ప్రోత్సహించడానికి నగదు ప్రోత్సహక బహుమతులు అందజేస్తున్నందుకు దాతకు హెడ్‌మాస్టర్ కృతజ్ఞతలు తెలిపగా గ్రామపెద్దలు అభినందనలు తెలిపారు. ఉపాద్యాయులు శివ, రాజేశ్వరీ, మధు, వీరభద్రం, గామపెద్దలు ఉగ్రగడ్డ శ్రీనివాస్, తదితరులున్నారు.

## అంబరాన్నంటిన గణతంత్ర ధినోత్సవ వేడుకలు

<u>*గార్ల, జనవరి26 ప్రభాతవార్త:*</u>

వాడ వాడల, అన్ని గ్రామాలలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలతో మండలంలో గణతంత్ర ధినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. 75వ గణతంత్ర ధినోత్సవ వేడుకలను శుక్రవారం అన్ని గ్రామపంచాయితీలలో, స్ధానిక ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలలో ఘనంగా జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. స్ధానిక రక్షకభట నిలయంలో ఎస్సై నిమ్మతోట జీనత్‌కుమార్ పోలీస్‌సిబ్బందితో కలిసి త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. మేజర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో సూపరిండెంట్ డాక్టర్ రమేష్, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ కావటి రామారావు, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రవీందర్‌రావు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ స్వాతిబిందు, సబ్‌స్టేషన్ కార్యాలయంలో ఏఈ మహేందర్‌బాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు, డిగ్రీకళాశాల నర్సమ్మ, ఆశ్రమ, కస్తురిబా, ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలో ప్రిన్సిపాల్, ప్రధానోపాద్యాయులు ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో సంబందిత అధికారులు, వివిద పార్టి కార్యాలయాల్లో సంబందిత నాయకులు జెండా ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టి గణతంత్ర వేడుకలను సంబరంగా జరుపుకున్నారు. వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఖదీర్‌బాబా, ఎంపిటీసిలు, సర్పంచ్‌లు, బుజి, మండల వివిధశాఖల అధికారులు, ఏఈ కిషోర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ మాత విగ్రహం ఆవిష్కరణ చేసిన ఎంపీపీ

<u>*జనగామ టౌన్, జనవరి 26 ప్రభాతవార్త :*</u>



దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన మండల పార్టీ యూత్ ఆర్గనైజర్ వంగాల చిరంజీవి అకాల మరణం చెందిన తరుణంలో వారి కుటుంబ సభ్యులు సహకారంతో శుక్రవారం ధర్మాపురం గ్రామం హైస్కూల్‌లో వారి జ్ఞాపకార్థం శ్రీసరస్వతి మాత విగ్రహం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయార్, పల్లా సుందర్‌రాంరెడ్డి, ఈదునూరి నర్సింహారెడ్డి, కొల్లూరి సోమయ్య, సుడిగెల హనుమంతు, కత్తులవిజయ్, గొడుగు సుజాత, పానుగంటి గిరి, మేడ కల్యాణి, వెంకటేశ్, కారుపోతుల భిక్షపతి, బిల్ల యాదవ్‌రెడ్డి, ఏల సుందర్, తోటకూరి కిష్టయ్య, చింతరవి, యాదగిరి, సోమనర్సయ్య, తిరుమలేష్, భూక్య, వెంకన్న, రమేష్, సతీస్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీపీ భవనం ప్రారంభించిన సర్పంచ్

<u>*రఘునాథపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :*</u>



రఘునాథపల్లి మండలంలోని రామరా యని బంగ్లా గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని గ్రామసర్పంచ్ బక్క యాదగిరి యాదవ్ శుక్రవారం ప్రారంభించారు. రూ. 20లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా కేవలంమూడునెలల్లోనే నూతనగ్రామపంచాయతీ భవనాన్ని ఏర్పాటు చేసి గ్రామసమక్షంలో సర్పంచ్ ప్రారంభించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన రామరాయని బంగ్లా గ్రామంకు తనను తొలిసర్పంచ్‌గా గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మారబోయిన మమత సుధీర్, పంచాయతీ కార్యదర్శి బసవరాజ్ మౌనిక, వార్డుసభ్యులు మెరుగు కరుణాకర్, మద్దెల లక్ష్మ, తోట అనిత, మెరుగు పద్మ, బక్క ఆంజనేయులు, మెరుగు వెంకటేశ్వర్లు, మద్దెల వెంకటేశ్, రమేష్, యమున, కనకరాజు, కుమారస్వామి, హరీష్, సత్యనారాయణ, కరుణాకర్, రాజు పాల్గొన్నారు.

# వట్టెవాగు జాతరకు ఏర్పాట్లు షురూ..

## మినీ మేడారంలో భక్తుల సందడి
## జాతర ప్రాంతం చుట్టు ట్రెంచ్
## 7న గుడి, 14న మండల మెలుగుడు




గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త
మండలంలోని వట్టెవాగు మినీ మేడారం జాతర నిర్వహణకు నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్ల దిశగా పనులు ప్రారంభించారు. వచ్చే నెల 21 నుండి పెద్ద మేడారం జాతర జరిగే రోజుల్లో ఇక్కడ కూడా సమ్మక్క, సారాలమ్మ జాతరను ఘనంగా నిర్వహించనున్నారు. నాలుగు రోజుల పాటు మండలంలోని వట్టెవాగు చింతలగట్టు మినీ మేడారం జాతర భక్తులను స్వాగతం పలకనుంది. గూడూరు-మానుకోట జాతీయ రహదారిపై జరిగే ఈ జాతరకు భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంటుంది. గడచిన కొన్ని సంవత్సరాలుగా పెద్ద సంఖ్యలో భక్తులు జాతరకు తరలివచ్చి తల్లులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఇదే రీతిలో ఈ సారి కూడా భక్తుల తాకిడి ఎక్కువగానే ఉండే అవకాశం ఉంది. ఇప్పటి నుండే భక్తులు వట్టెవాగు వనదేవతల గద్దెలను దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలో శుక్రవారం కూడా జాతర ప్రాంగణంలో భక్తుల సందడి కనిపించింది. పలు ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు వనదేవతలను దర్శించుకొని వనభోజనాలు చేసారు. పెద్ద మేడారంకు వెళ్లే భక్తులు కూడా చాలా మంది తమ తిరుగు ప్రయాణంలో ఇక్కడ ఆగి తల్లులను దర్శించుకొని వెళుతున్నారు.

ప్రారంభమైన ఏర్పాట్లు...

వచ్చే నెల 21 నుండి జరగనున్న సమ్మక్క, సారాలమ్మ జాతర నిర్వహణకు ప్రాంగణంలో ఏర్పాట్లు ప్రారంభించారు. ప్రాంగణంలో సమ్మక్క, సారాలమ్మ తల్లుల గద్దెలతో పాటు పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్న, నాగదేవతల గద్దెలు కూడా ఉన్నాయి. వీటన్నింటికి రంగులు వేసి సిద్ధం చేసారు. అదేవిధంగా గద్దెల చుట్టు ఉన్న పెన్సింగ్ ఏరియాను కూడా పెంచి కొత్తగా పెన్సింగ్ పెట్టే పనులకు శ్రీకారం చుట్టారు. ఎంపి మాలోతు కవిత సహకారంతో జాతర ప్రాంగణంలో ఆరు సోలార్ లైట్ల ఏర్పాట్లకు కూడా పనులు ప్రారంభించారు. ఈమేరకు బొద్దుగొండ సర్పంచ్ ముక్క లక్ష్మణ్‌రావు శుక్రవారం జాతర కమిటీ ప్రతినిధులతో కలిసి ప్రాంగణాన్ని పరిశీలించారు. ఇదిలా ఉండగా మచ్చర్లకు చెందిన వైన్స్ యజమాని పూనెం ప్రశాంత్ సహకారంతో గద్దెల ప్రాంగణం మొత్తం సిమెంట్ ఫ్లోరింగ్ పనులు చేపడుతున్నారు. అదే విధంగా పెన్సింగ్ అవసరమైన సిమెంట్ పోల్స్ కూడా అందజేస్తున్నామని, ఇందు కొరకు రూ.3 లక్షల వరకు వెచ్చిస్తున్నట్లు ప్రశాంత్ తెలిపారు.

7న గుడిమెలుగుడు పండుగ...

జాతర ప్రారంభానికి ముందు చేపట్టే కార్యక్రమాల్లో భాగంగా వచ్చే నెల 7న గుడిమెలుగుడు వేడుక నిర్వహించనున్నారు. వట్టెవాగు చింతలగట్టు జాతర ప్రారంభించిననాటి నుండి ఈ సారే ఈ గుడి మెలుగుడు వేడుక నిర్వహిస్తున్నట్లు జాతర కమిటీ అధ్యక్షుడు పెనక నాగయ్య తెలిపారు. గద్దెల ప్రాంగణ సమీపంలో పోతరాజు విగ్రహం వద్ద గడ్డితో ప్రకృతి సిద్ధంగా గుడిని ఏర్పాటు చేసి అవసరమైన పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరి 14న మండ మెలుగుడు వేడుక నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరోజు అడవిలో దొరికే తీరొక్క పూలతో గుడి ప్రాంగణాన్ని, గద్దెలను అలంకరించి, దేవతలకు బోనాలు సమర్పిస్తారని నాగయ్య తెలిపారు.

జాతర ప్రాంగణం చుట్టు అటవీశాఖ ట్రెంచ్....

వట్టెవాగు జాతర జరిగే స్థలం చుట్టూ ఈసారి అటవీశాఖ ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టింది. గతంలో కేవలం జాతర గద్దెలకు వెళ్లే మార్గాన్ని మూసేస్తూ ట్రెంచ్ కొట్టిన అటవీ అధికారులు ఈసారి ప్రాంగణం చుట్టు ట్రెంచ్ కొట్టారు. జాతరకు తరలివచ్చే భక్తులు పెద్ద సంఖ్యలో ఉంటున్న కారణంగా గద్దెల చుట్టు సుమారు రెండు కిలోమీటర్ల మేర అడవిలో సందడి కనిపించేది. జాతర జరిగే నాలుగు రోజులు అటవీ సిబ్బంది ప్రాంగణాన్ని పర్యవేక్షిస్తు చెట్లు నరకకుండా, నిప్పు పెట్టకుండా చూసేవారు. అయితే పక్కనే ఉన్న వట్టెవాగు నుండి ఇసుక అక్రమ రవాణాకు జాతర ప్రాంగణం నుండి ఉన్న దారి అనువుగా ఉందన్న ఆలోచనతో ఇటీవల అటవీ అధికారులు ఆ ప్రాంతం మొత్తం ట్రెంచ్ కొట్టించారు. దీంతో జాతర నిర్వాహకులకు, వచ్చే భక్తులకు ఈసారి ఇది ఒక ఇబ్బందిగా మారనుంది. కాగా ఈ విషయంలో అధికారులు కొంత వెసులుబాటు కల్పించినట్లు పెనక నాగయ్య తెలిపారు.

# వాడవాడన మువ్వన్నెల జెండాల రెపరెపలు



గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త
భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం గూడూరు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ వేడుకల సందడి కొనసాగింది. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ప్రాంగణాల్లో జాతీయ జెండాలను ఎగురవేసి వందనసమర్పణ చేసారు. మండల కేంద్రంలో తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రోజారాణి, ట్రెజరీ కార్యాలయంలో ఎస్టీఓ ఎండి రఫీ, పిఏసిఎస్‌లో చైర్మన్ చల్ల లింగారెడ్డి, గ్రామపంచాయతీలో సర్పంచ్ రమేష్‌నాయక్, సిహెచ్‌సిలో సూరింటెండెంట్ వీరన్న, అటవీ కార్యాలయంలో ఎఫ్‌డిఓ చంద్రశేఖర్‌రావు, హైస్కూల్స్‌లో హెచ్‌ఎంలు సిహెచ్ భిక్షపతి, సుజాత, అరవిందలో కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్, వ్యవసాయకార్యాలయంలో ఎఓ రాకేష్, ఎక్సైజ్ స్టేషన్‌లో సిఐ భిక్షపతి, పోలీస్‌స్టేషన్‌లో సిఐ ఫణిధర్, ఆటోస్టాండ్ వద్ద యూనియన్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి కృష్ణ, బిఆర్‌ఎస్ కార్యాలయం వద్ద టౌన్ అధ్యక్షుడు చీదురు వెంకన్నలు జాతీయ పతాకాలను ఎగురవేసారు. ఈ వేడుక సందర్భంగా పట్టణంలో వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆయా పాఠశాలల ప్రాంగణాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# కోతులు, కుక్కల బెడద నుండి ప్రజలకు రక్షణ కల్పించాలి



కేసముద్రంరూరల్, జనవరి 26, ప్రభాతవార్త
మండలంలోని కల్వల గ్రామంలో కోతులు, కుక్కల బెడద నుండి గ్రామ ప్రజలకు రక్షణ కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం గ్రామ సర్పంచ్ గంట సంజీవరెడ్డి, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. వాటికి వింతరోగం సోకి చర్మం ఊడిపోయి జనావాసాల మధ్య తిరుగుతున్నాయని ఆ వింతరోగం ప్రజలకు సోకే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కోతులు కూడా విపరీతంగా పెరిగి ఇళ్లలోని వస్తువులు, రైతుల పంటలను నాశనం చేయడమే గాక ప్రజలపై దాడులు చేసి గాయపర్చిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వాటి భారి నుండి ప్రజలను కాపాడాలని కోరారు. అనంతరాములు, గండి శ్రీనివాస్, శ్రీశైలం, చిన్నవెంకన్న, రవి, శేఖర్, లచ్చయ్య, ఎల్లాగౌడ్, నాగయ్య, శ్రీను, సుధాకర్‌రెడ్డి, వీరస్వామి పాల్గొన్నారు.




## యూత్ కమిటీ ఎన్నిక



కేసముద్రం రూరల్, జనవరి 26, ప్రభాతవార్త
గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని కాట్రపల్లి గ్రామంలో కాకతీయ యూత్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం యూత నూతన కమిటీని ఎన్నుకున్నారు. యూత్ గ్రామ అధ్యక్షునిగా దబ్బేటి సారయ్య, ఉపాధ్యక్షునిగా ఎదురబోయిన సునిల్, ప్రధాన కార్యదర్శి కొండపల్లి రాకేష్‌రెడ్డిలతో పాటు సభ్యులను ఎనుకున్నారు. అనంతరం గ్రామానికి సేవలందించిన జల్లే రవీందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, యూత్ అధ్యక్షులు సూరయ్యను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సురేష్, ప్రశాంత్, రాజేష్, రాజు, సాయి, సంతోష్, స్రవంతి, రమేష్, గోవర్ధన్, శ్రీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## శిఖం భూమి ఆక్రమించకుండా చర్యలు తీసుకోవాలి



గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త
గూడూరు మండల కేంద్రం శివారులో ఉన్న కోడిచెరువు శిఖం భూములు ఆక్రమణకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని ఆ చెరువు ఆయకట్టుదారులు మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌కు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శుక్రవారం మానుకోటలో ఎమ్మెల్యేను కలిసిన ఆయకట్టు రైతులు వినతిపత్రం అందజేసారు. కోడిచెరువు నీరు ఆధారంగా చుట్టు పక్కల గ్రామాలకు చెందిన రైతులు 350 ఎకరాల్లో సాగు చేసుకుంటున్నారని, చెరువు శిఖం భూమి జాతీయ రహదారి పక్కనే ఉండడంతో ఆక్రమణకు గురవుతున్నదని తెలిపారు. కొంతమంది శిఖం భూముల్లో సాగు చేయడమే కాకుండా ఇటీవల వ్యవసాయ బావులు కూడా తీసారని వెంటనే వాటిని పూడ్చించే విధంగా చర్యలు తీసుకోవాలని, శిఖం భూములకు హద్దులు ఏర్పాటు చేసి భవిశ్యత్తులో ఆక్రమణకు గురి కాకుండా చూడాలని కోరారు. దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసి దీనిపై విచారణ జరిపి చర్యలు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో రైతులు జున్నూరు వెంకన్న, బుర్ర శ్రీనివాస్‌రెడ్డి, సమ్మెట శ్రీనివాస్, ఉపేందర్, సోమయ్య, గిరిశెట్టి ఎల్లయ్య, కట్టయ్య ఉన్నారు.

## హైస్కూల్‌కు పూర్వ విద్యార్థి బహుమానం



గూడూరు, జనవరి 26, ప్రభాతవార్త
గూడూరు బాలుర హైస్కూల్ పూర్వ విద్యార్థి మామిడి బాలగంగాధర్ ఆ పాఠశాలకు ఓ బహుమానం అందజేసారు. తన తండ్రి మామిడి పరమాత్మ జ్ఞాపకార్థం రూ.55వేల విలువ చేసే మైక్ సెట్‌ను అందజేసారు. ఈమేరకు శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలగంగాధర్ తల్లి సుభద్ర చేతుల మీదుగా మైక్‌సెట్‌ను పాఠశాల హెచ్‌ఎం చీర భిక్షపతికి అందజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్‌తో పాటు ఆ పాఠశాల ఎస్‌ఎంసి చైర్మన్ రత్నం, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగుతో రైతుకు మంచి దిగుబడి

మొదటి పేజి తరువాయి :

మహబూబాబాద్,జనవరి26,ప్రభాతవార్త

ఆయిల్‌ఫామ్ సాగుతో రైతుకు మంచి దిగుబడి వచ్చి ఆర్థికంగా బలోపేతం అవుతారని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో జిల్లాలోని చిన్న గూడూరు మండలం జయ్యారం గ్రామానికి చెందిన 2017 పసుపు సాగు ఉత్తమ రైతు అవార్డును కలెక్టర్ ప్రీతిమీనా చేతుల మీదుకు అందుకున్న అదేవిధంగా 2021లో కొండా లక్ష్మణ్



హార్టికల్చర్ యూనివర్సిటి నుండి ఉత్తమ అవార్డు పొందిన వల్లూరి కృష్ణారెడ్డి తన ఆయిల్‌ఫామ్‌లో పండించిన ఫామాయిల్ గెలలను తెవడంతో జిల్లా కలెక్టర్, ఎస్పిలు వాటిని ఆసక్తిగా తిలకించారు. అయితే ఇతర దేశాలలో ఆయిల్‌ఫామ్ సాగు అధికంగా ఉండడంతో మన దేశానికి దిగుమతి అవు తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడి ఇచ్చి రైతులను ప్రొత్స హిస్తుంద న్నారు. దీని వలన తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం అర్జించవచ్చని కలెక్టర్ రైతులకు సూచించారు. జిల్లాలో రైతులు ఆయిల్‌ఫామ్‌సాగు అధికంగా సాగుచేయాలని వాటికి అవసరమయ్యే సబ్సిడి వచ్చే విధంగా చూస్తామన్నారు. అనంతరం ఫామాయిల్ సాగుచేసిన వల్లూరి కృష్ణారెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని రైతులకు సూచించారు. వారి వెంట హార్టికల్చర్ అధికారి సూర్య నారాయణ, సంబందిత అధికారులు, రైతులు ఉన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-ఆకట్టుకున్న స్టాల్స్, నృత్య ప్రదర్శనలు**

**-ఉత్తమ అధికారులకు అవార్డుల అందజేత**

మహబూబాబాద్,జనవరి26,ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్ జి పాటిల్, అధనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్, దేవి డ్‌లతో కలసి అంబేద్కర్, మహాత్మగాంధీ చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పోలీసుల గౌరవవందనం



స్వీకరించి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జిల్లా అభివృద్ధిపై ప్రగతినివేదికను కలెక్టర్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయెధులను సన్మానించి ఉత్తమ సేవలం దించిన 184మంది అధికా రులకు, సిబ్బం దికి ప్రశంస పత్రాలు అందజేశారు. వివిధ పాఠశాలల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశాయి. ప్రభు త్వం అమలు చేస్తున్న అబివృద్ధి కార్యక్ర మాలలో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి పథకాలపై 17స్టాల్స్‌ను ఏర్పాటు చేయగా వాటిని



కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూక్య మురిళి నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి రవి కిరణ్, జిల్లా అది. కారులు, పోలీస్ శాఖ అధికారులు, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మురిసిన మువ్వన్నెల జెండా

మొదటి పేజి తరువాయి :

**జిల్లాలో ప్రజాపాలన..**

జిల్లాలో ప్రజాపాలనతో ముందుకు పోతున్నామని వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. 75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్‌మహల్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగా వైభవంగా నిర్వహించారు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి



గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన, పారద ర్శకత ఉట్టిపడేలా సమాజంలోని అన్ని వర్గాలకు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**పెరిగిన ప్రయాణికుల సంఖ్య..**

సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మహిళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకం 'మహాలక్ష్మి'ని జిల్లాలో గత డిసెంబర్ 9వ తేదీన అమలు చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మహిళలు ఉచితంగా ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసు కుంటున్నారని తెలిపారు. ఈ పథకం ద్వారా 45 శాతం ప్రయాణికుల సంఖ్య పెరిగింద న్నారు. అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదల ఆరోగ్య కాపాడానికి ప్రతి



లబ్ధిదా రునికి రూ.10లక్షల విలువైన వైద్య, ఆరోగ్య సేవలు అందజేస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు జిల్లాలో 323 గ్రామ సభలు,రెండు మునిసిపాలిటీలోని 68 వార్డు సభలలో ప్రజాపాలన అభయ హస్తం సభలు నిర్వహించామని చెప్పారు. వరంగల్ నగరంలో రూ.80 కోట్ల వ్యయంతో సమీకృత జిల్లా కార్యాలయల సముదాయ నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ప్రజలు అందించిన వినతులను వేగంగా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు.

**ప్రశాంస పత్రాలు అందజేత..**

జిల్లాలో ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థలకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డీసీపీ రవీందర్‌లతో కలసి ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం జల్లాలో అమలుజేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై పలు శాఖల ద్వారా ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబరీష్ కిషోర్‌ఝా, వరంగల్ బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**అలరించిన నృత్యాలు**

ప్రభాతవార్త, ఖాలా వరంగల్ : వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ ఖుష్‌మహల్ మైదానంలో గణతంత్ర వేడుకలను అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా




నిర్వహించిన సంస్కృతిక కార్య క్రమాలు అలరించాయి. సీహె చ్‌ఎస్ కరీమా బాద్ పాఠశాల, జెడ్పీఎంఎస్ వరంగల్ పాఠశాల, కేజీబీవీ గీసుగొండ, కేజీబీవీ చెన్నరావుపేట, టీఎస్ ఎంఎస్ వంచనగిరి, గీసుకొండ పాఠశాల విద్యా ర్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి నృత్యాలు, పాటలు అహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.



## కాళేశ్వరం పోలీసులకు ఉత్తమ సేవ ప్రశంస పత్రాలు

**-అందజేసిన కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరే**

కాళేశ్వరం, జనవరి 26, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన కార్య క్రమంలో కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై రాజేషం, కానిస్టేబుల్స్ శివ, రాజేందర్, సతీష్, మహిళా కానిస్టేబుల్ జ్యోతిలకు ఉత్తమ సేవ ప్రశంస పత్రాలను అందుకున్నారు. అదేవిధంగా కాళేశ్వరం స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కనకయ్యకు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే చేతుల మీదుగా ఉత్తమ సేవా సథకంను ప్రధానం చేశారు. ఈమేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేలు ప్రశంస పత్రాలను అందజేసి అభినంది ంచారు. ప్రశంస పత్రాలు పొందిన పోలీసులను కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సిఐ తెలబోయిన కిరణ్, కాళేశ్వరం ఎస్సై లక్ష్మణ్ రావు, తదితరులు అభినందించారు.

## ప్రభుత్వ మార్గదర్శకాల మేరకే సంక్షేమ పథకాలు

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

ములుగు, జనవరి 26, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకే సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. 75 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్య సమర యోధులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి ప్రసంగించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరీష్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి. శ్రీజ, ఓఎస్‌డి అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణు గోపాల్, అదనపు ఏ ఎస్పీ సదానందం, ఆర్డీవో కె. సత్యపాల్ రెడ్డి, జిల్లా అధి కారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిశుగృహ సోషల్ వర్కర్ చైతన్యకు ఉత్తమ ఉద్యోగి అవార్డ్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



మహిళాభివృద్ధి శిశు సంక్షేమ అనుబంధ సంస్థ జిల్లా స్పెషలైజ్డ్ అడాప్షన్ ఏజెన్సీలో సోషల్ వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న సంగి చైతన్య 75వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. 2016 సంవత్సరం నుండి వదిలివేయబడిన పిల్లలు,సాకలేక ప్రభుత్వానికి అప్పగించిన పిల్లలను జిల్లా ఉన్నతాధికారులు మరియు సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ ఏజెన్సీ(కారా) నిబంధనల ప్రకారం దత్తత ప్రక్రియ కొనసాగించడం, స్వదేశీ, విదేశీ దత్తత ప్రక్రియ సులభతరం,దత్తత తీసుకోబోయే దంపతుల గృహ సందర్శన నివేదికలు తయారు చేయడంలో చేసిన గుర్తింపుకు ఈ అవార్డు అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగి అవార్డ్ గ్రహీత చైతన్యకు డీసీసీవోపీ పి సంతోష్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, బాల రక్షా భవన్ అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు చైతన్యకు అభినందనలు తెలిపారు.